తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
ఆదివారం
19 ఏప్రిల్ 2026
పేజీలు - 8
Follow :

## ఇళ్ళ గణన పకడ్బందీగా చేపట్టాలి



- కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18(జనంసాక్షి):
జిల్లాలో ఇళ్ళ గణన కార్యక్రమాన్ని పకడ్బందిగా చేపట్టాలని కలెక్టర్ హరిత అన్నారు. శనివారశీ జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాటశాల, కళాశాలలో ఆసిఫాబాద్ మండలంకు చెందిన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లకు మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమానికి జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వాసుదేవరేడ్డితో కలిసి కలెక్టర్ హరిత హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనాభ గణన-2027 లో భాగంగా మెదటి విడత ఇళ్ళ గణన కార్యక్రమము వచ్చే నెల 11 నుండి జిల్లాలో ప్రారంభమవుతుందని ఎన్యుమరేటర్లు,సూపర్ వైజర్లు ఇళ్ళ గణన కార్యక్రమాన్ని పకడ్బందిగా చేపట్టాలని అన్నారు. ఇళ్ళ గణన సమయంలో ఇంటి యజమానికి 32 ప్రశ్నలకు సమాధానాలు తీసుకోవలసి ఉంటుందని పూర్తిగా డిజిటల్ పద్దతిలో ఇళ్ళ గణన ఉంటుందని తెలిపారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా ఇళ్ళ గణన కార్యక్రమము చేపట్టాలన్నారు. శిక్షకులు చెప్పే ప్రతి అంశమును శ్రద్దగా విని నోట్ చేసుకోవాలన్నారు. ఏదైనా అంశము అర్థం కాకపోతే శిక్షకులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. జిల్లాలో ఇళ్ళ గణన కొరకు 994 మంది ఎన్యుమరేటర్లు 174 మంది సూపర్ వైజర్లు, విధులు నిర్వహిస్తున్నారని, వీరే కాకుండా చార్జ్ అధికారులు, అడిషనల్ చార్జ్ అధికారులు, కంప్యూటర్ ఆపరేటర్లు, విధులు నిర్వహిస్తారని తెలిపారు. జిల్లాలో 1689 హౌస్ లిస్టింగ్ బ్లాక్ గా గుర్తించడం జరిగిందన్నారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా ఇళ్ళ గణన ప్రక్రియను చేపట్టాలన్నారు.

# రేవంత్ రెడ్డి మేడిగడ్డ బ్యారేజీకి వచ్చి ఏం చేస్తాడో చెప్పాలి

- మూడేళ్ల నుంచి తెలంగాణ రైతులను గోస పెట్టిన ముఖ్యమంత్రి
- మేడిగడ్డ సందర్శనలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



మహదేవపూర్:ఏప్రిల్ 18 (జనంసాక్షి) : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బయటకు వస్తుండంటేనే సీఎం రేవంత్‌రెడ్డికి భయం పట్టుకుందని ఆనాడు నల్గొండ ఈనాడు జగిత్యాల సభలను ఫెయిల్ చేయాలని రేవంత్ రెడ్డి చూస్తుండని మేడిగడ్డ బ్యారేజీకి వచ్చి ఏం చేస్తాడో ప్రజలకు సమాధానం చెప్పాలని మేడిగడ్డ బ్యారేజీ గేట్లను ఎత్తి మూడేళ్ల నుంచి తెలంగాణ రైతులను గోసపెడుతున్నాడని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు.

వార్త మెయిన్ 7లో

## అర్హులైన జర్నలిస్టులకే అక్రిడిటేషన్లు

- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

వార్త మెయిన్ 3లో

నిర్మల్ బ్యూరో, ఏప్రిల్18 (జనంసాక్షి) : జిల్లాలో నిబద్ధతతో పనిచేస్తున్న నిజమైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టం చేశారు.





## ఇందిరా మహిళా శక్తి పథకం కింద మత్స్య యూనిట్లకు లబ్ధిదారుల ఎంపిక

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**జనగామ ప్రతినిధి, ఏప్రిల్ 18 (జనంసాక్షి):** ఇందిరా మహిళా శక్తి పథకం (గ్రావీమీ ) కింద మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్ లెట్ (మగ్రో ), ఐస్ బాక్స్‌తో కూడిన త్రిచక్ర వాహనం (త్రి వీలర్ విత్ ఐస్ బాక్స్ ) యూనిట్లకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్/జిల్లా స్థాయి కమిటీ చైర్మన్ అధ్యక్షతన శనివారం నిర్వహించగా, అర్హులైన లబ్ధిదారులను లక్కీ డ్రా ద్వారా పారదర్శకంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లాకు 40 శాతం సబ్సిడీ కింద కేటాయించిన ఒక మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్ లెట్, రెండు ఐస్ బాక్స్‌తో కూడిన త్రిచక్ర వాహనం (త్రి వీలర్ విత్ ఐస్ బాక్స్ ) యూనిట్లకు గాను మొత్తం (21) దరఖాస్తులు రాగా, వాటిలో ముగ్గురు లబ్ధిదారులను లక్కీ డ్రా ద్వారా నిష్పక్షపాతంగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అధికారి రాణా ప్రతాప్, డీఎల్సీ కమిటీ సభ్యులు, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుల, స్వయం సహాయక సంఘాలు, మహిళలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జనగణన సమర్ధవంతంగా నిర్వహించాలి

- ఎన్యూమరేటర్లు సూపర్వైజర్ల శిక్షణ
- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 18 (జనంసాక్షి):** జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్లకు మొదటి బ్యాచ్‌కు 3 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మొదటి రోజు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం సందర్శించారు. ఈసందర్శనలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం 18 నుండి 21 తేదీలలో నిర్వహించబడుతుందని పేర్కొన్నారు జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని, శిక్షణలో జనగణన ప్రక్రియ, డేటా సేకరణ విధానాలు, ఫార్మ్‌ల వినియోగం, సమాచార ఖచ్చితత్వం వంటి అంశాలపై సిబ్బందికి సమగ్ర అవగాహన కల్పించబడుతుందని తెలిపారు. జనగణనలో పాల్గొనే సిబ్బంది బాధ్యతతో వ్యవహరించి, ప్రతి ఇంటి వివరాలను నిష్పక్షపాతంగా మరియు సమగ్రంగా నమోదు చేయాలని సూచించారు. ప్రజలకు సరైన అవగాహన కల్పిస్తూ వారి సహకారం పొందే విధంగా పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట తాసిల్దార్ విజయసాగర్ ఎంపీడీవో వెంకటరమణ సంబంధిత శాఖల అధికారులు, శిక్షణ పొందుతున్న ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## ప్రిన్సిపల్ శకుంతలను సన్మానించిన సర్పంచ్



**కడెం: ఏప్రిల్ 18(జనం సాక్షి)** కడెం మండలంలోని నచ్చన్ ఎల్లాపూర్ గురుకుల పాఠశాలలో ఇంటర్‌మీడియట్‌లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా ప్రిన్సిపాల్ శకుంతల ను గ్రామ సర్పంచ్ బొడ్డు స్పందన గంగన్న శనివారం రోజున ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... ఇంటర్ లో విద్యార్థులు వంద శాతం రిజల్ట్ సాధించడం చాలా గొప్పవిషయం అని గత సమత్సరం కూడా వంద శాతం రిజల్ట్ సాధించి సీఎం రేవంత్ రెడ్డి చేతులమీద అవార్డు తీసుకోవడం విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు గురువులకు, హాస్టల్ కు, గ్రామానికి ఎంతో గర్వకారణం అని అన్నారు. ప్రిన్సిపాల్ శకుంతల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు పాటలు అర్థమయ్యే విధంగా బోధించడం వలన ఇంతటి ర్యాంకులు సాధించారని అన్నారు. ఇలాగే ప్రతి విద్యార్థి కూడా ర్యాంకులు సాధించే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయులని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శాంత, ఉప సర్పంచ్ లక్ష్మి ఆనంద్, ఖీూ కమలాకర్, కారోబార్ మహేందర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు వెంకటేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఎంపి దిష్టిబొమ్మ దగ్ధం



**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 18(జనంసాక్షి):** పార్లమెంటు సాక్షిగా తెలంగాణ ఏర్పాటును ఇండియా పాకిస్తాన్ తో పోల్చిన బిజెపి ఎంపీ తేజస్వి సూర్య దిష్టిబొమ్మను పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం దగ్ధం చేశారు. ఎంపీ వ్యాఖ్యలకు నిరసనగా మంచిర్యాల చంద్రపూర్ జాతీయ రహదారి గద్దరాగడిలో నాయకులు బైఠాయించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, నాయకులు ఓడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాం పాలకుల నుండి హైదరాబాద్ రాష్ట్ర ఏర్పాటు, ఆ తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ ఏర్పాటు అనేది అమరుల త్యాగాల ఫలితమేనని గుర్తుచేశారు. కన్నడ వ్యక్తికి తెలంగాణ చరిత్ర ఏమి తెలుస్తుందని, అలాగే పార్లమెంట్ లో ఎంపి ఇష్టారీతిన మాట్లాడుతుంటే తెలంగాణ బిజెపి ఎంపీలు నోరు మెదపకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. తెలంగాణ ఎంపిలు అందరు కన్నడ ఎంపి తేజస్వి సూర్యతో తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ,జిల్లా కార్యదర్శి గోపతి బానేష్, కౌన్సిలర్లు గుర్రం శ్రీనివాస్, బీమా మల్లేష్, కూతురు ప్రభాకర్, నాయకులు సుధాకర్, శ్రీనివాస్, పనాస రాజయ్య, ప్రేమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## డిలిమిటేషన్ అంశంపై బీజేపీ విమర్శలు

### కేంద్రంపై దుష్ప్రచారం చేయొద్దు 6 హామీలపై మాట్లాడాలని డిమాండ్



**నెన్నెల్, ఏప్రిల్ 18 (జనం సాక్షి )** నెన్నెల్, సమావేశంలో డిలిమిటేషన్ అంశంపై చేసిన ఆరోపణలను బీజేపీ నెన్నెల్ మండల అధ్యక్షుడు అంగలి శేఖర్ తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయడం సరికాదని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యులు వ్యాఖ్యలు వాస్తవాలకు విరుద్ధమని విమర్శించారు. డిలిమిటేషన్ అంశాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం తగదన్నారు. నిజంగా ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు హామీల అమలుపై మాట్లాడాలని సూచించారు. ఆ హామీలపై ఇప్పటివరకు ఒక్కసారి కూడా స్పష్టంగా మాట్లాడకుండా, కేంద్రంపై విమర్శలు చేయడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రజలకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై స్పష్టత ఇవ్వకుండా, రాజకీయ ఆరోపణలకే పరిమితం కావడం బాధాకరమని అన్నారు. ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని ఆయన కోరారు.

## చైర్మెన్, వైస్ చైర్మెన్, కౌన్సిలర్లకు ఘన సన్మానం



**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 18(జనంసాక్షి):** మున్సిపాలిటీలో నూతన పాలకవర్గం ఏర్పాటు కావడంతో చైర్మన్, వైస్ చైర్మన్ లతో పాటు వార్డు కౌన్సిలర్లను రజక సంఘం నాయకులు శనివారం సంఘ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు నడిగోట తిరుపతి మాట్లాడుతూ పలు పార్టీల నుండి గెలిచినా కౌన్సిలర్లు ఐక్యతతో ఉండి మున్సిపాలిటీలలోని అన్ని వార్డులలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. రాష్ట్రంలో అభివృద్ధిలో క్యాతనపల్లి మున్సిపాలిటీ మొదటి స్థానంలో నిలపడానికి ప్రతి కౌన్సిలర్ కృషి చేయాలని ఆకాంక్షించారు. అలాగే రజక వృత్తిపై ఆధారపడుతున్న కుటుంబాలకు బాసటగా నిలువాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు గాండ్ల సమ్మయ్య, ఛైర్మెన్ గోడిసెల సంధ్యారాణి-రాజారమేష్, వైస్ చైర్మన్ మిట్టపల్లి సరిత-శ్రీనివాస్, కౌన్సిలర్లు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# రైతు బాగుంటేనే దేశం బాగుపడుతుంది

### రైతు ని రాజు చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం



**జనగామ ప్రతినిధి,ఏప్రిల్ 18(జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జనగామ మండలం పసరమడ్ల , ఎల్లంల, ఎర్రకుంట తండా మరియు ఎర్రగోల్ల పహాడ్ గ్రామాలలో ఐకెపి ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రాలకు ముఖ్య అతిథిగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ విచ్చేసి ప్రారంభించి రైతులను ఉద్దేశించి రైతుల కోసం మాట్లాడుతూ రైతులకు ఎల్లవేళల ప్రభుత్వం ఆధ్వర్యంలో అండగా ఉంటాము అని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో పేదలకు, రైతులకు ,మహిళలకు సంక్షేమ పథకాలు సకాలంలో అందుతున్నాయి. రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని మాయిచ్చర్ వచ్చే విధంగా చూసుకొని సెంటర్కు ధాన్యం తీసుకు రాగలరని మనవి.రైతులు మద్దతు ధర కావాలంటే ప్రభుత్వం కేటాయించిన వడ్ల కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలి అని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శంకరయ్య ,ఆయా గ్రామాల సర్పంచ్లు మిద్దపాక ప్రియాంక కరుణాకర్, దేవునూరి సతీష్,శ్రీకాంత్ నాయక్, చిర్ర సత్యనారాయణ రెడ్డి, ఏ ఎం సి డైరెక్టర్ నామాల శ్రీనివాస్, సీసీ వెంకటేష్, స్వప్న,వివిధ గ్రామాల ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు,మహిళా నాయకులు శిరీష రెడ్డి,,వివిధ గ్రామాల రైతులు,మహిళలు, ముఖ్య నాయకులు జనగాం సోమి రెడ్డి,చంద్రం గౌడ్,కృష్ణ, నారాయణ,శేఖర్ యాదవ్, మైస గౌడ్,అంజన్న, బిక్షపతి, రవి, శ్రీను,రమేష్,రాజు, ప్రవర్ధన్, సాయి,ఆయా గ్రామాల నాయకులు,యూత్, కార్యకర్తలు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ డిపిఆర్ఓగా ప్రేమలత బాధ్యతల స్వీకరణ



**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 18 (జనం సాక్షి)** వరంగల్ జిల్లా పౌర సంబంధాల అధికారిగా (డిపిఆర్ఓ) ప్రేమలత శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకాలం ఇక్కడ డిపిఆర్ఓ గా పనిచేసిన అయూబ్ హనుమకొండ డి పి ఆర్ ఓ గా బదిలీ అవ్వడంతో పాటు వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పీఆర్వో గా నియమితులయ్యారు. వరంగల్ డి పి ఆర్ ఓ గా నియమితులైన ప్రేమలత 1996 లో ఆదిలాబాద్ జిల్లాలో ఐ అండ్ పి ఆర్ లో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగంలో చేరారు. 2007లో వరంగల్ డిపిఆర్ఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తించారు. 2017లో జనగామ డి పి ఆర్ ఓ గా, 2022 నుండి వరంగల్ పౌర సంబంధాల శాఖ లో అడిషనల్ డీ పి ఆర్ ఓ గా పనిచేస్తూ ప్రస్తుతం ఇదే వరంగల్ జిల్లా పౌర సంబంధాల శాఖలో డిపిఆర్ఓగా పదోన్నతి పొందినారు. వరంగల్ డిపిఆర్ఓ గా ప్రేమలత బాధ్యతలు స్వీకరించడంతో కార్యాలయ సిబ్బంది జీనత్, రమేష్, చైతన్య ప్రియ తో పాటు పలువురు విలేకరులు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**గోవిందరావుపేట ఏప్రిల్. (జనం సాక్షి). 18.04.26.** రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం ఏర్పాటు చేస్తున్న దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులకు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పసర గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య సుమలత అన్నారు. శనివారం పసర పంచాయితీ మొద్దులగూడెం గ్రామంలో కరుణాంజలి మహిళా సంఘం ఆధ్వర్యంలో ఐకెపి ధాన్యము కొనుగోలు భూక్య సుమలత ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుమలత మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన ధాన్యం మధ్య దళారుల పాలు కావద్దని ఉద్దేశ్యంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకుంటుందని అన్నారు. ఈ అవకాశాన్ని రైతాంగం పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ఏపిఎం సీతారాం, సీసీ చంద్రమౌళి, వార్డ్ మెంబర్ సరిత గారు మరియు అధ్యక్షురాలు రుద్రారపు స్వర్ణలత లక్ష్మి సుగుణ రైతులు శేఖర్ కొండయ్య బిక్షమయ్య సోమలక్ష్మి హాజరైనారు.

# మహిళల ఓటు హక్కుకు భంగం కలిగిస్తున్న కేంద్ర ప్రభుత్వం

### కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య గోపాల్ నాయక్



**చెన్నారావుపేట, ఏప్రిల్ 18 ( జనం సాక్షి):** మహిళల ఓటు హక్కును బిజెపి కేంద్ర ప్రభుత్వం భంగం కలిగిస్తున్నదని మహిళల హక్కులను కాల రాస్తున్నదని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య గోపాల్ నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.దక్షిణాది రాష్ట్రాలకు చెందిన మహిళల్లో 40 ఏళ్ల లోపు కోడళ్లుగా ఉన్న మహిళల ఓటు హక్కును తొలగించమని కేంద్ర ఎన్నికల సంఘానికి కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందనన్నారు.తద్వారా కేంద్ర ఎన్నికల సంఘం తూచా తప్పకుండా పాటిస్తూ మహిళల హక్కులను కాల రాస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. శాశ్వతంగా అధికారంలో ఉండాలనే కుట్రతో బిజెపి తెస్తున్న మహిళా బిల్లు చాటున డిలిమిటేషన్ బిల్లు పార్లమెంటులో విగిపోవడం ప్రజాస్వామ్య విజయమని ఆయన అన్నారు.దేశంలో మహిళలకు ఓటు హక్కు కల్పించిన ఘనత ఆనాటి ఇందిరాగాంధీ కాంగ్రెస్ ప్రభుత్వానిదని పురుషులతో సమానంగా అవకాశాల్ని కల్పించి రాష్ట్ర పతి, గవర్నర్, ముఖ్యమంత్రిలను ఎంపీ, ఎమ్మెల్యేలుగా అవకాశాలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని కాని నేటి బిజెపి ప్రభుత్వ హయంలో మహిళలను కించ పరుస్తూ అవమానలకు గురి చేస్తున్నదని అన్నారు.డిలిమిటషన్ సాకుతో కేంద్ర ప్రభుత్వం మహిళలకు రిజర్వేషన్లు కల్పించడంలో విఫలం చెందిందని ఆయన పేర్కొన్నారు. వచ్చే ఎంపీ ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్తారని ఆయన అన్నారు.మహిళల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని అన్నారు.ఇప్పటికైనా మహిళల పట్ల తీసుకున్న చట్ట విరుద్ధ చర్యలను మానుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పక్షాన హెచ్చరిస్తున్నామని అన్నారు.

# సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోండి

### ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు

### పోలీసుల వినూత్న అవగాహన



**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 18 (జనం సాక్షి)** ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ట్రాఫిక్ అదనపు డీసీపీ తెలిపారు.కాజీపేట ట్రాఫిక్ పోలీసుల వినూత్న అవగాహన కార్యక్రమంరోడ్డు ప్రమాదాల నివారణను ప్రధాన ధ్యేయంగా తీసుకుని నిర్వహిస్తున్న “అరైవ్ అలైవ్” కార్యక్రమంలో భాగంగా కాజీపేట ట్రాఫిక్ పోలీసులు వినూత్న అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. తరహాలో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా సుబేదారి అదాలత్ సెంటర్లో హెల్మెట్ ధరించని వాహనదారులకు అవగాహన కల్పించేందుకు యమధర్మరాజు, చిత్రగుప్తుడి వేషధారణలో ఉన్న కానిస్టేబుళ్లు రహదారులపై ప్రచారం నిర్వహిస్తూ వాహనదారుల దృష్టిని ఆకర్షించి, హెల్మెట్ ధరించాల్సిన అవసరాన్ని స్పష్టంగా తెలియజేసింది. ట్రాఫిక్ నియమాలను పాటించకపోతే ఎదురయ్యే ప్రమాదాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు డీసీపీ ప్రభాకర్ రావు మాట్లాడుతూ, “రోడ్డు ప్రమాదాలు అనేవి క్షణాల్లో ప్రాణాలను కోల్పోయే ప్రమాదకర సంఘటనలు. వాటిని నివారించాలంటే ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలి. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం తమ ప్రాణ రక్షణకు అత్యంత కీలకం. అలాగే కారులో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ ధరించడం అలవాటు చేసుకోవాలి. ట్రాఫిక్ నియమాలు మన భద్రత కోసం రూపొందించబడ్డాయి కాబట్టి వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయకూడదు” అని తెలిపారు. అదేవిధంగా, “ప్రతి ఒక్కరూ క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవడం మా లక్ష్యం. ‘అరైవ్ అలైవ్’ కార్యక్రమం ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందించి రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు కృషి చేస్తున్నాము. ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించి ట్రాఫిక్ నియమాలను పాటిస్తేనే ఈ లక్ష్యం సాధ్యమవుతుంది” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, కాజీపేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకన్నతో పాటు ఇతర ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులను న్యాయం చేయాలి

- జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపల్లి ప్రభాకర్



**మల్హార్,ఏప్రిల్ 18(జనంసాక్షి)**తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన ఉద్యమకారులను ప్రభుత్వం తక్షణమే గుర్తించి న్యాయం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్ లోని తార్నాకలో నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర స్థాయి సదస్సుకు భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలం నుండి ఉద్యమకారులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా మార్గమధ్యలో సిద్దిపేట లోని అమరవీరుల స్తూపం వద్ద ఉద్యమకారులు నివాళులు అర్పించారు. అనంతరం ప్రభాకర్ మాట్లాడుతూ.. దశాబ్ద కాలానికి పైగా పోరాడి రాష్ట్రం సాధించుకున్నా, ఉద్యమకారుల బతుకులు నేటికీ మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రత్యేక కమిటీ వేసి ప్రతి ఉద్యమకారుడిని గుర్తించాలన్నారు. జార్ఖండ్ రాష్ట్రం తరహాలో తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్, ఉచిత బస్సు, రైలు ప్రయాణ సౌకర్యంతో పాటు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మేనిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రత్యేక చొరవ చూపి ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మల్హార్ రావు మండల అధ్యక్షులు బూడిద సతీష్, ప్రధాన కార్యదర్శి చొప్పరి రాజు, మైనార్టీ నాయకులు షేక్ చాంద్ పాష, ఉద్యమకారులు కోట నవీన్, ఆకుల సదానందం, కోండ్ర సారయ్య, యాదండ్ల చిన్న గట్టయ్య, దుబాసి పార్వతి, జునగరి పద్మ, గడ్డం సమ్మక్క, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# దళిత రత్న అవార్డు అందుకున్నా, దళిత నేత

### టి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మైసి శోభన్ బాబు



**నర్సంపేట ఏప్రిల్ 18 ( జనం సాక్షి)** భారత రాజ్యాంగా నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా హైదరాబాదులోని రవీంద్రభారతిలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా నర్సంపేట పట్టణ వాసి దళిత ఉద్యమ నేత మైసి శోభన్ బాబుకు దళిత రత్న అవార్డు శనివారం తీసుకున్నారు ఆయన మాట్లాడుతూ దళితుల హక్కుల కోసం, అంటరానితనాన్ని రూపుమాపడం కోసం మనిషిని మనిషిగా చూసే రోజులు రావాలని కుల వివక్షతను కూకటీ వేళ్ళతో పాతర వేయాలని అన్నారు అహర్నిశలు పనిచేసిన దళిత ఉద్యమ నాయకుడు అవార్డు రావడం పలువురు సంతోషం వెక్తం చేయడం జరిగిందని పేర్కొన్నారు .స్వాతంత్రం సిద్ధించి డెబ్బై సంవత్సరాలు దాటిన కూడా ఇప్పటికీ ఇంకా కులవివక్షత పోలేదని అనునిత్యం గ్రామాలలో పట్టణంలో దళితులపైన కులవివక్షత కొనసాగుతూనే ఉన్నదని దేశంలో కులం పేరా మతం పేరా ఆకృత్యాలు ఆగడాలు అమానుశాలు జరుగుతున్నాయని అన్నారు.దళితుల రాజ్యం వచ్చేంత వరకు నా పోరాటం కొనసాగుతుందని నాకు అవార్డు ఇచ్చిన అవార్డుకు సహకరించిన మిత్ర బృందానికి దళిత నాయకులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు అని ఆయన పేర్కొన్నారు

# మక్కల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మార్కెట్ చైర్మన్ పాలాయి



**చెన్నారావుపేట, ఏప్రిల్ 18( జనం సాక్షి):** మక్కల కోనుగోలు కేంద్రాన్ని నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ సందర్శించారు. శనివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు చెన్నారావుపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి రైతులు తీసుకు వచ్చిన మక్కలను పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులు పండించిన మక్కలను ప్రభుత్వం మద్దతు ధర ఒక క్వింటాల్ కు రూ 2400 మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందన్నారు.రైతులు దళారుల్ని నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు.కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రైతుల అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, సీఈవో చిట్టె రవి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఈర్యా నాయక్, బండి సారయ్య, రైతులు, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, ట్రోఫీలు అందజేత




**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 18 (జనం సాక్షి)** దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన అబాకస్, వేదిక్ మాథ్స్, రూబిక్స్ క్యూబ్, హ్యాండ్ రైటింగ్ లొ నేషనల్ లెవెల్ ఛాంపియన్ ఎగ్జామ్ 2025-2026 ప్రతిభ కనబరిచిన వరంగల్ విద్యార్థులకు ట్రోఫీ, గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్ వరంగల్ లోని ఫోర్ట్ రోడ్ రోటరీ క్లబ్ లో వడుప్సా సెక్రెటరీ, సన్ రైస్ స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు , శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ సురేష్ పిల్లలకు బహుమతులను అందజేయడం జరిగింది.అబాకస్ చాంప్స్ అకాడమీ కరెస్పాండెన్స్ ధోని అనిల్ మరియు అబాకస్ వేదిక్ మాథ్స్ గ్రాండ్ మాస్టర్ ధోని దివ్య ఆధ్యర్యంలో పిల్లలను తల్లి దండ్రుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అబాకస్ గ్రాండ్ మాస్టర్ ధోని దివ్య మాట్లాడుతూ అబాకస్ వేదిక్ మాథ్స్ వల్ల పిల్లల నైపుణ్యం పెరుగుతుందని, గణితం పైన అవగాహన పెరుగుతుందని తెలిపారు.

# రైతు బాగుంటేనే దేశం బాగుపడుతుంది

## రైతు ని రాజు చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం



**జనగామ ప్రతినిధి,ఏప్రిల్ 18(జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జనగామ మండలం పసరమడ్ల , ఎల్లంల, ఎర్రకుంట తండా మరియు ఎర్రగొల్ల పహాడ్ గ్రామాలలో ఐకెపి ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రాలకు ముఖ్య అతిథిగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ ప్రారంభించి రైతులను ఉద్దేశించి రైతుల కోసం మాట్లాడు తూరైతు లకు ఎల్లవేళల ప్రభుత్వం ఆధ్వర్యంలో అండగా ఉంటాము అని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో పేదలకు, రైతులకు ,మహిళలకు సంక్షేమ పథకాలు సకాలంలో అందుతున్నాయి. రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని మాయిచ్చర్ వచ్చే విధంగా చూసుకొని సెంటర్కు ధాన్యం తీసుకురాగలరని మనవి. రైతులు మద్దతు ధర కావాలంటే ప్రభుత్వం కేటాయించిన వడ్ల కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలి అని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శంకరయ్య,ఆయా గ్రామాల సర్పంచ్లు మిద్దపాక ప్రియాంక కరుణాకర్, దేవునూరి సతీష్,శ్రీకాంత్ నాయక్, చిర్ర సత్యనారాయణ రెడ్డి, అంక్ డైరెక్టర్ నామాల శ్రీనివాస్, సీసీ వెంకటేష్, స్వప్న,వివిధ గ్రామాల ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు,మహిళా నాయకులు శిరీష రెడ్డి,,వివిధ గ్రామాల రైతులు,మహిళలు, ముఖ్య నాయకులు జనగాం సోమి రెడ్డి,చంద్రం గౌడ్,కృష్ణ, నారాయణ,శేఖర్ యాదవ్, మైస గౌడ్, అంజన్న, బిక్షపతి, రవి, శ్రీను,రమేష్,రాజు, ప్రవర్ధన్, సాయి,ఆయా గ్రామాల నాయకులు, యూత్, కార్యకర్తలు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్ ఆవరణ అంతా నాదే

## సైకిల్ స్టాండ్ యజమాని జులుం వాహనదారులకు ఇబ్బందులు



**భీమదేవరపల్లి:ఏప్రిల్ 18(జనం సాక్షి)** మండలంలోని ముల్కనూర్ బస్టాండ్ ఆవరణలో సైకిల్ స్టాండ్ యజమాని దురుసు ప్రవర్తన వాహన దారులను తీవ్రంగా కలవరపెడుతోంది. బస్టాండ్ ప్రాంగణం మొత్తం తన ఆధీనంలోనే ఉందన్నట్టు వ్యవహరిస్తూ తన అనుచరులతో కలిసి బైక్ల ప్లగ్స్‌ను అక్రమంగా తీసివేయించడం వివాదాస్పదంగా మారింది.స్థానికుల వివరాల ప్రకారం, వాహనదారులు తమ బంధుమిత్రులను బస్సు ఎక్కించేందుకు కొద్దిసేపు బస్టాండ్‌లో బైక్‌లు నిలిపితే తిరిగి వచ్చే సరికి ప్లగ్స్ మాయం అవుతున్నాయి.దీనిపై ఆరా తీయగా సైకిల్ స్టాండ్ నిర్వాహకుడు యజమాని చెప్పినట్టే చేస్తున్నాను అని సమాధానం ఇస్తున్నట్లు తెలుస్తోంది.ఆర్టీసీ నిబంధనల ప్రకారం సైకిల్ స్టాండ్‌కు కేటాయించిన పరిమిత స్థలంలోనే వాహనాలు నిలిపి వాటి భద్రతను నిర్వాహకులు చూసుకోవాలి.అయితే స్టాండ్ పరిధిని దాటి బస్టాండ్ ఆవరణ మొత్తం మీద ఆధిపత్యం చెలాయిస్తూ ప్లగ్స్ తీసివేయడం చట్టవిరుద్ధమని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ అంశంపై సైకిల్ స్టాండ్ యజమాని లక్ష్మణ్‌ను ప్రశ్నించగా ఆర్టీసీ ఆవరణలో వాహనాలు నిలపకూడదు. అందుకే ప్లగ్స్ తీసేస్తున్నాం.పై అధికారులు కూడా ఇదే చెప్పారు అంటూ సమర్థించుకున్నాడు. అయితే సంబంధిత ఆర్టీసీ అధికారులను సంప్రదించగా, సైకిల్ స్టాండ్ యజమానికి అలాంటి హక్కులు లేవని స్పష్టం చేశారు. అక్రమ పార్కింగ్ ఉంటే చర్యలు తీసుకోవడం ఆర్టీసీ సిబ్బంది బాధ్యతేనని తెలిపారు.

గతంలో కూడా ఇలాంటి ఘటన ఒక ఆర్టీసీ ఉద్యోగితో చోటుచేసుకుని పోలీస్ స్థాయికి చేరినప్పటికీ, యజమాని ప్రవర్తనలో మార్పు లేకపోవడం గమనార్హం.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ విషయాన్ని గంభీరంగా తీసుకుని చర్యలు తీసుకోవాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

# రెబ్బెనలో అంబలి పంపిణీ ప్రారంభం



**రెబ్బెన, ఏప్రిల్ 18(జనంసాక్షి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండల కేంద్రం బస్ స్టాప్ వద్ద అమ్మవారి ఆశీస్సులతో ఇందిరానగర్ శ్రీ కనక దుర్గాదేవి స్వయంభూ శ్రీ మహంకాళీ దేవస్థాన ప్రధాన అర్చకులు దేవార వినోద్ స్వామి ఆధ్వర్యంలో రెబ్బెన తహసీల్దార్ సూర్య ప్రకాష్, ఎస్.ఐ వెంకటకృష్ణ అంబలి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు గత 8 సంవత్సరాలుగా నిస్వార్థంగా ప్రజలకు ఎన్నో రకాల సేవలు చేస్తూ తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకొని యువతకు ఆదర్శంగా నిలుస్తూ, ప్రతి ఏటా వేసవిలో మూడు నెలలు అంబలి పంపిణీ చెయ్యడం అభిందనీయమని నాయకులు దేవార వినోద్ స్వామిని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో. ప్రజా ప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

# 33 శాతం మహిళా రిజర్వేషన్ను బేషరతుగా అమలు చేయాలి



**నర్సంపేట ఏప్రిల్ 18 ( జనం సాక్షి** దేశ సమైక్యత సమగ్రతను దెబ్బతీసే విధంగా రాజ్యాంగ సవరణలకు మోడీ ప్రభుత్వం పాల్పడుతున్నదని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి ఆందోళన వ్యక్తం చేశారు. 2023లో తీసుకువచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లును బేశరత్తుగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. శనివారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)–ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 31 వ రాజ్యాంగ సవరణ పేరుతో దేశ సమైక్యత సమగ్రతను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్న కేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ 33 శాతం మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వరంగల్ పార్టీ ఆఫీసు నుంచి హెడ్ పోస్ట్ ఆఫీస్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ .అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్యఅతిథిగా హాజరైన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసి దేశ సమైక్యత సమగ్రతను విచ్ఛిన్నం చేసేందుకు దొడ్డి దారిన ప్రయత్నిస్తున్నదని ఈ క్రమంలోనే అశాస్త్రీయ పద్ధతిలో డి లిమిటేషన్ చేపట్టేందుకు 31వ రాజ్యాంగ సవరణకు తెరలేపిందని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు 2023లో తీసుకువచ్చిన 33% మహిళా రిజర్వేషన్ బిల్లు బేసరత్తుగా అమలు చేయాల్సింది పోయి డీలిమిటేషన్కు ముడిపెట్టి అనైక్యత సృష్టించేందుకు రాజకీయ లబ్ధి పొందేందుకు బిజెపి మోడీ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి మోడీ ప్రభుత్వానికి మహిళలపై ఏమాత్రం ఉన్న కుంటి సాకులు చెప్పకుండా 33 శాతం మహిళా రిజర్వేషన్లను బేశరత్తుగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పశ్చిమ బెంగాల్ తమిళనాడు రాష్ట్రాల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు రాజకీయ కుట్రలకు బిజెపి ప్రయత్నిస్తున్నదని అందులో భాగంగానే భౌతిక పరిస్థితులకు అనుగుణంగా ఐక్యతను పెంపొందించే విధంగా చట్టసభలలో నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాల్సి ఉండగా దక్షిణ భారతదేశానికి హాని కలిగించే విధంగా మోడీ ప్రభుత్వం అశాస్త్రీయ పద్ధతుల్లో డీలిమిటేషన్ తీసుకురావడం దానికి మహిళా రిజర్వేషన్లు లింకు పెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇప్పటికైనా రాజ్యాంగాన్ని పరిరక్షించే ప్రక్రియకు పూనుకోవాలని దేశ ప్రజల మనోభావాలకు అనుగుణంగా విధానాలు రూపొందించాలని కోరారు. లేకపోతే బిజెపి మోడీ ప్రభుత్వానికి వత్తాసు పలికే పార్టీలకు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి. ఎన్ రెడ్డి. హంసారెడ్డి .జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్. నగర కార్యదర్శి మాలోత్ సాగర్. రాష్ట్ర కమిటీ సభ్యులు కర్ర రాజిరెడ్డి. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముక్కెర రామస్వామి. చుంచు జగదీశ్వర్. జిల్లా నగర నాయకులు మహమ్మద్ మహబూబ్ పాష .ఎగ్గని మల్లికార్జున్. చీపురు ఓదెలు. మాలి ప్రభాకర్ అప్పనపురి నరసయ్య బాబుయాదగిరి. తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణ ప్రక్రియలో వేగం పెంచాలి

## జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయ్



**హనుమకొండ ప్రతినిధి ఏప్రిల్ 18 (జనం సాక్షి)** :హనుమకొండ జిల్లాలో చేపట్టిన పలు ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియలో స్పష్టమైన పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో గౌరవెల్లి, దేవాదుల, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే, ఆర్వోబీలకు సంబంధించిన భూసేకరణ, పరిహారం చెల్లింపులు, పనుల పురోగతి, భూభారతి దరఖాస్తులు, మీసేవ సర్టిఫికెట్ల పరిష్కారం తదితర అంశాలపై అదనపు కలెక్టర్ ఎన్. రవితో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు గౌరవెల్లి, దేవాదుల, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే మరియు ఇతర ప్రాజెక్టుల భూసేకరణ స్థితిగతులు, పురోగతిపై వివరాలు సమర్పించారు. కలెక్టర్ వాటిని సమీక్షించి అవసరమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్వోబీలకు సంబంధించిన భూసేకరణలో పెండింగ్‌లో ఉన్న అంశాలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భూసేకరణ, పెగ్ మార్కింగ్ వంటి కీలక పనుల్లో క్షేత్రస్థాయిలో పురోగతి ఉండాలన్నారు, భూభారతి దరఖాస్తులు మరియు మీసేవ సర్టిఫికెట్ల జారీ ప్రక్రియపై అదనపు కలెక్టర్ ఎన్. రవి ఆర్డీవోలు, తహసీల్దార్లతో సమీక్ష నిర్వహించి, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, దేవాదుల ఈఈ మంగీలాల్, గౌరవెల్లి ప్రాజెక్ట్ డీఈ చైతన్య, భూసేకరణ విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, తహసీల్దార్లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మన సంస్కృతికి వారసత్వమైన కవులను స్మరించుకోవాలి

**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 18((జనం సాక్షి);**మన సంస్కృతికి మూల స్తంభాలైన కవులను స్మరించుకోవడం మన బాధ్యతగా భావించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శనివారం. ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ జిల్లాలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు సాహిత్య శిఖరం, సహజ కవి బమ్మెర పోతనను స్మరించుకుంటూ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. వరంగల్ నగరంలోని పోతన ఆడిటోరియంలో నిట్ రిటైర్డ్ ప్రొఫెసర్ పాండురంగారావు గారి ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, తొలుత బమ్మెర పోతన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన సంస్కృతికి మూలస్తంభాలైన కవులను గౌరవించుకోవడం మన బాధ్యత అని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. మన వారసత్వ సంపదను భావి తరాలకు అందించడంలో ఇలాంటి సాహిత్య కార్యక్రమాలు కీలకమని అన్నారు . మన సంస్కృతి, సంప్రదాయాలు మరియు చారిత్రక కట్టడాలే మన నిజమైన ఆస్తి. వీటిని కాపాడుకోవడంలో విద్యార్థుల పాత్ర చాలా కీలకం అన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే మన గొప్ప వారసత్వంపై అవగాహన పెంచుకోవాలని చెప్పారు. ప్రపంచ వారసత్వ దినోత్సవం రోజున పోతన వంటి మహనీయుడిని స్మరించుకోవడం మనందరికీ గర్వకారణమని కలెక్టర్ తెలిపారు.ఈ వేడుకల్లో వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు అలరించిన విద్యార్థుల పద్య పఠనంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోతన రచించిన భాగవత పద్యాలను విద్యార్థులు మధురంగా ఆలపించి సభికులను ముగ్ధులను చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పాండురంగారావు , శ్రీధర్ రావు కో కన్వీనర్ తో పాటు పలువురు విద్యావేత్తలు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సాహిత్య అభిమానులు మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమం చివరలో పద్య పఠనంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.



# గంజాయి తరలిస్తున్న ఇద్దరి అరెస్టు




**బెల్లంపల్లి, ఏప్రిల్ 18, (జనంసాక్షి)**బెల్లంపల్లి పట్టణంలోని పంచముఖ హనుమాన్ విగ్రహం వద్ద అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకొని కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం తాళ్ల గురజాల ఎస్సై శ్రీ రామకృష్ణ తన సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఎండీ ముజ్జు, మైనర్ లు అనుమానాస్పదంగా కనిపించారు. వారి వద్ద ఉన్న బైకును పరిశీలించగా సుమారుగా 405 గ్రాముల గంజాయి లభ్యం కావడంతో పంచనామా నిర్వహించి వీరిని అదుపులోకి తీసుకొని విచారించగా ముజ్జు తల్లి అయిన ఫర్జనా గత కొంత కాలంగా ముజ్జు, మైనర్ లకు మహారాష్ట్రలోని చంద్రాపూర్ పంపి అక్కడ ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తుల దగ్గర గాంజా కొని తీసుకురమ్మని చెబుతూ ఉండేదని, అదే క్రమంలో ముజ్జు, మైనర్ లకు డబ్బులు ఇచ్చి గాంజా కొని తీసుకో రమ్మని పంపగా వీరిద్దరూ రాయల్ ఎన్ఫీల్డ్ క్లాసిక్ 350 బైక్ పైన వెళ్లి అక్కడ గుర్తుతెలవని వ్యక్తుల దగ్గర సుమారు 405 గ్రాముల గంజాయి కొనుక్కొని వస్తున్న క్రమంలో బెల్లంపల్లిలోని పంచముఖ హనుమాన్ టెంపుల్ వద్ద చేరుకోగా అక్కడ పోలీసు వాళ్ళు పట్టుకొని విచారించి పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసి ముజ్జును జ్యూడిషియల్ కస్టడీకి పంపినట్లు వివరించారు. ఈసందర్భంగా సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆశతో ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. గంజాయి వినియోగం ఆరోగ్యానికి హానికరమే కాకుండా కుటుంబాల్ని, సమాజాన్ని దెబ్బతీస్తుందని, మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసులు ఎలాంటి రాజీ పడబోరని స్పష్టం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా గంజాయి అక్రమ రవాణా, వినియోగానికి పాల్పడుతున్నట్లు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కేసును చేదించడంలో కీలక పాత్ర పోషించిన సీఐ శ్రీనివాసరావు, ఎస్సై తాళ్ల గురజాల రామకృష్ణ, క్రైమ్ పార్టీ హెడ్ కానిస్టేబుళ్లు రాజేశ్వరరావు, సదానందం, కానిస్టేబుళ్లు దేవేందర్, రాజేష్, రామకృష్ణ హోంగార్డు హాజీలను డిసిపి భాస్కర్ ప్రశంసించారు.

## గంగారశీలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**గంగారం ఏప్రిల్ 18 (జనం సాక్షి)**గంగారశీ మండలం సాగు చేసిన మొక్కజొన్న పంటను మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేపట్టాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి,అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పూనెం ప్రభాకర్ లు అన్నారు. నేడు గంగారం ఎమ్మార్వో బాలకృష్ణ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదులు గా హాజరైన రవి, ప్రభాకర్ లు మాట్లాడుతూ సీతక్క జోక్యం చేసుకొని కొనుగోలు సెంటర్ ను మంజూరు చేయించాలని అన్నారు. అందుకు మొక్కజొన్నలను ప్రభుత్వమే మార్క్ ఫెడ్ ద్వారాకొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోతే దళారీలు క్వింటాలకు 1600-1700 కొనుగోలు చేపడితే రైతు పెద్ద ఎత్తున నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాది రైతు ప్రభుత్వం అని చెబుతున్న రేవంత్ రెడ్డి పరిపాలనలో మొక్కజొన్న రైతు క్వింటాలకు ?800నుంచి 900 నష్టపోతే రైతాంగం మరింత అప్పుల పాలయ్యే ప్రమాదం ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించకపోతే పెద్ద ఎత్తున ఐక్య ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని



హెచ్చరించారు.గతంలో కొనుగోలు కేంద్రం నిర్వహించడం లో అధికారుల తీవ్ర నిర్లక్ష్యం, పరవ్యవెక్షణ లోపించినదన్నారు. ఏజెన్స్ పేద రైతులు నష్ట పోకుండా చూడాలన్నారు.స్పందించిన ఎమ్మార్వో ఉన్నత అధికారులకు తెలియజెస్తామన్నారు. వారి ఆదేశాలు మేరకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమం లో మాస్ లైన్ డివిజన్ నాయకులు ఇక బిక్సమ్,రైతు సంఘం మండల అధ్యక్షులు కుర్సం రంగన్న,తో పాటుగా వీరాస్వామి,బాబు వీరస్వామి, సుధాకర్,శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన జనగణన శిక్షణ కార్యక్రమం




**నిర్మల్ ఏప్రిల్18 (జనం సాక్షి):**జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయ సముదాయంలో మూడు రోజులపాటు జరిగే జనగణన శిక్షణ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ జీవరత్నం మాట్లాడుతూ, పాల్గొనే ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్లు అన్ని శిక్షణా సెషన్లకు తప్పనిసరిగా హాజరై డిజిటల్ ఎన్యూమరేషన్ విధానాన్ని పూర్తిగా అవగాహన చేసుకోవాలని సూచించారు. హౌస్ లిస్టింగ్ జనగణనలో సరైన, ఖచ్చితమైన సమాచారం సేకరణ అత్యంత కీలకమని ఆయన తెలిపారు.ఈ మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ద్వారా సిబ్బంది ఆధునిక డిజిటల్ పద్ధతులపై అవగాహన పెంపొందించుకొని జనగణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించగలరని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ జీవా రత్నం , రాష్ట్ర మాస్టర్ ట్రైనర్ పి.జి.రెడ్డి , జిల్లా పరిశీలకుడు సౌరభ్ , జిల్లా మాస్టర్ ట్రైనర్ నీలా రమేష్ హాజరయ్యారు. అదేవిధంగా డీఈఓ కార్యాలయ సిబ్బంది లింబాద్రి మరియు ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## పిఓటి సాదా బైనామా పట్టాలని వెంటనే ఇవ్వాలి



**నెరడిగొండ ఏప్రిల్18(జనంసాక్షి):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ ఇప్పటివరకు నెరవేరలెదంటూఆదిలాబాద్ జిల్లా లైవ్ అధ్యక్షుడు మహేందర్ జాదవ్ ఆరోపించారు.శనివారం రోజున మహేందర్ జాదవ్ విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం పిఓటి సర్వేలు, సాదా బైనామా సర్వేలు కూడా జరిపారు.కానీ ఇప్పటివరకు గిరిజన ఆదివాసులకు పట్టలు ఇవ్వలేదని,ప్రభుత్వం ఇప్పుడైనా రైతులకు అందని భూపట్టాలు అతి త్వరలో పట్టలు అందించాలని తెలంగాణ ప్రభుత్వానికి మహేందర్ జాదవ్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆదివాసి గిరిజన తరుపున ఉద్యమానికి కూడా సిద్ధంగా ఉంటామని తెలిపారు.

## సురక్షిత ప్రయాణం కోసం నిబంధనలు తప్పనిసరి

### ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్




**ఖానాపూర్ ఏప్రిల్ 18 (జనం సాక్షి)** ప్రయాణం సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలంటే రోడ్డు నిబంధనలు తప్పని సరిగా పాటించాలని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ అన్నారు. శనివారం అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ట్రాన్స్పోర్ట్ వాహనాలకు ఆయన స్టిక్కర్లు అంటించి వాహన చోదకులతో మాట్లాడారు. టాక్సీ డ్రైవర్లు రోడ్డు నిబంధనలను అనుసరించి సరియైన ధ్రువపత్రాలు పొంది ఉండాలని అన్నారు. అలాగే జాగ్రత్తలు పాటించి గమ్యాన్ని సురక్షితంగా చేరుకునే విధంగా వాహనాలు నడపాలని, ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ ధరించాలని, భారీ వాహనాలు నడిపేవారు సీటు బెల్టు ధరించాలని అన్నారు. టాక్సీ డ్రైవర్ లలో నిరుపేదలు ఎందరో ఉన్నారని వారిలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తామని అన్నారు. వ్యక్తిగత ఇన్సూరెన్సుకు సంబంధించి ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తామని ఎలాంటి అవసరాలు ఉన్నా తనను నేరుగా సంప్రదించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాహుల్ గైక్వాడ్, ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొనికేని దయానంద్, తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన సర్పంచ్ లక్ష్మణ్



**తాండూర్ , ఏప్రిల్ 18(జనం సాక్షి) :**ఎండలు తీవ్ర రూపం దాల్చడంతో ఉపాధి హామీ కూలీ లకు ఎండ దెబ్బ తగలకు ండా ఉండేందుకు తగు జాగ్రత్తలు చేపట్టారు. మాదారం సర్పంచ్ లక్ష్మణ్. శుక్రవారం రోజున మం డలంలోని మాదారం గ్రామ పరిధిలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు చల్లని నీరు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసి తగు జాగ్రత్తల గురించి తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మణ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు చేసే మహిళలు కాటన్ వస్త్రాలు ధరించాలని, తప్పకుండా నెత్తిపై కాటన్ టవలాలతో చుట్టుకో వాలని, గంటకు ఒకసారి మంచినీళ్లు త్రాగాలని సూచించారు. కచ్చిత ంగా మంచినీళ్ల బాటిల్స్, తో,పాటు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవా లని సర్పంచ్ లక్ష్మణ్ సూచించారు. అనిపిస్తే ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సూరం దామోదర్ రెడ్డి తో పాటు ఉపాధి హామీ సిబ్బంది కూలీలు పాల్గొన్నారు.

## ప్రవేట్ సెక్ర్యూరిటీ గార్డులపై యాజమాన్యం మొండి వైఖరి వీడాలి

### సీఐటియూ బ్రాంచ్ కార్యదర్శి సాంబారు వెంకటస్వామి




**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 18(జనంసాక్షి):**సింగరేణిలోని మందమర్రి ఏరియాలో పని చేస్తున్న ప్రవేట్ సెక్ర్యూరిటీ గార్డులపై యాజమాన్యం అవలంభిస్తున్న మొండి వైఖరిని వీడనాడాలని సీఐటియూ బ్రాంచ్ కార్యదర్శి సాంబార్ వెంకటస్వామి అన్నారు. యాజమాన్యం విధుల నుండి తొలగించిన ప్రవేట్ సెక్ర్యూరిటీ గార్డులు గత పన్నెండు రోజులుగా న్యాయం కోసం నిరసన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. శనివారం ఏరియాలోని సిహెచ్పి లో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న గార్డులకు సిఐటియు యూనియన్ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా వెంకట స్వామి మాట్లాడుతూ యాజమాన్యం తీరుకు 220 ఇరవై కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకువాలని గుర్తింపు సంఘంతో పాటు అన్ని యూనియన్ లు, రాజకీయ పార్టీలు మద్దతు తెలుపుతు న్యాయని యాజమాన్యం స్పందించి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని లేనియెడల పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సికెవిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్, ఫిట్ సెక్రెటరీ గుజ్జ సతీష్, మల్లేష్ పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఇండియా కూటమి దిష్టిబొమ్మ దగ్ధం



**చెన్నూర్ ఏప్రిల్ 19 (జనం సాక్షి )**మహిళా బిల్లును అమలు చేయాలన్న డిమాండ్‌పై కాంగ్రెస్, ఇండియా కూటమి వైఖరికి వ్యతిరేకంగా భాజపా ఆధ్వర్యంలో చెన్నూర్ మండలంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాస్తారోకో చేపట్టి, అనంతరం రాహుల్ గాంధీ ఇండియా కూటమి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షుడు నాగునూరి వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు కాకుండా కాంగ్రెస్ పార్టీ నిరంతరం అడ్డుకుంటోందని ఆరోపించారు. 1996 నుంచి ఇప్పటి వరకు బిల్లును అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని, దీనికి కాంగ్రెస్ నాయకత్వమే కారణమని విమర్శించారు. 2013లో రాజ్యసభలో మహిళా బిల్లు ఆమోదం పొందడంలో భారతీయ జనతా పార్టీ కీలక పాత్ర పోషించిందని తెలిపారు. 2023లో నరేంద్ర మోదీ ప్రభుత్వం మహిళా బిల్లును ప్రవేశపెట్టి విజయవంతం చేసిందని, 2029లో అమలు చేయడానికి ప్రయత్నిస్తుంటే కాంగ్రెస్ మరోసారి అడ్డుకుందని ఆరోపించారు. మహిళల పట్ల కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని, మహిళల ఆశలపై నీళ్లు చల్లిందని పేర్కొన్నారు. ఇందుకు కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు బుర్ర రాజశేఖర్, 17వ వార్డు కౌన్సిలర్ ఏతం శివకృష్ణ, సీనియర్ నాయకులు ప్రాపర్టీ వెంకటేశ్వర్, రత్న లక్ష్మీనారాయణ రెడ్డి, మహిళా నాయకురాలు ఎడ్ల స్వరూప రాణి, ముత్యాల శ్రావణి, చెన్నూర్ మండల పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, మాణికరావు, శంకర్, కొఠారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెబ్బెనలో కాంగ్రెస్‌పై బీజేపీ నిరసన



**రెబ్బెన, ఏప్రిల్ 18(జనంసాక్షి):**కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ఆదేశాల మేరకు చేపట్టిన ఈ నిరసనలో, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టినప్పటికీ కాంగ్రెస్ పార్టీతో పాటు కొన్ని ఇతర పార్టీలు వ్యతిరేకత వ్యక్తం చేసి మహిళలకు అన్యాయం చేశాయని బీజేపీ నాయకులు ఆరోపించారు. మండల ప్రధాన కార్యదర్శులు సునర్కర్ తిరుపతి, పసుపులేటి మల్లేష్, మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకుని, నిరసన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కొయ్యడ మహేందర్ గౌడ్, కార్యదర్శులు రాజశేఖర్, శ్రీకాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై కేరమేరిలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి అవగాహన కార్యక్రమం



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18(జనంసాక్షి ):**కేరమేరి మండల కేంద్రంలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు స్థానిక ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఎస్.ఐ. మధుకర్, పాఠశాల విద్యార్థులతో కలిసి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా, ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ హెల్మెట్ ధరించి వాహనం నడుపుతున్న ప్రయాణికులను ఎమ్మెల్యే, విద్యార్థులు స్వయంగా పువ్వులు ఇచ్చి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం అనేది కేవలం చట్టం కోసం మాత్రమే కాకుండా, ప్రతి ఒక్కరి ప్రాణాల రక్షణకు ఎంతో కీలకమని, అందరూ బాధ్యతగా వ్యవహరించి హెల్మెట్ ధరించాలని పిలుపునిచ్చారు.

# డిలిమిటేషన్‌తో మహిళా రిజర్వేషన్ల బిల్లుకు లింకు పెట్టడం అన్యాయం



**బెల్లంపల్లి, ఏప్రిల్ 18, (జనంసాక్షి)** డీలిమిటేషన్ తో మహిళా రిజర్వేషన్ బిల్లుకు ముడి పెట్టడం అన్యాయం అని ఎంసిపిఐయూ నాయకులు అన్నారు. శనివారం బెల్లంపల్లి పట్టణంలోని ఎంసిపిఐ యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంసిపిఐయూ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం హడావిడిగా ప్రవేశపెట్టిన మహిళ రిజర్వేషన్ బిల్లును లఅడ్డం పెట్టుకుని నియోజకవర్గాలను తమకు అనుకూలంగా పెంచుకొని 2029 ఎన్నికల్లో గెలవాలని ప్రయత్నాలకు పార్లమెంటులో అడ్డుకట్ట పడిందన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు సెంటిమెంటుతో ప్రచారం చేసిన తమ రాజకీయాన్ని లక్ష్యం నెరవేర్చేందుకు ప్రధానమంత్రి, కేంద్ర ప్రభుత్వం వేసిన పాచికలు పారలేదన్నారు. పార్లమెంటు సాక్షిగా ఎన్డీఏ కుట్రలను ఎండగట్టి, మహిళా రిజర్వేషన్ బిల్లుతో తీసుకొచ్చిన డీలిమిటేషన్ బిల్లుల కుట్రలను బయటపెట్టిందన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతుకు ఎవరు వ్యతిరేకం కాదన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ముసుగులో తీసుకొచ్చిన డీలిమిటేషన్ బిల్లుల గురించి పెద్దగా చర్చ లేకుండా చేశారని, కేంద్ర పాలకులు చేస్తున్న తప్పుడు విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున పోరాడాలన్నారు. కేంద్ర ప్రభుత్వానికి అనుకూలమైన బీజేపీ రాష్ట్రాలలో 2011 జనాభా లెక్కల ప్రకారం పార్లమెంట్ సీట్లు పెంచుకోవాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదన్నారు. దక్షిణ భారతదేశంలో 2011 జనాభా లెక్కల ప్రకారం పార్లమెంటు సీట్లు తగ్గే ప్రమాదం ఉందన్నారు. 2026 జనాభా లెక్కల ప్రకారం పార్లమెంటు సీట్లు దక్షిణ భారతదేశంలో పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి డీలిమిటేషన్ బిల్లు ప్రకారం అన్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యఅతిథిగా తహసిల్దార్ గిరిబాబు



**వెంకటాపూర్(రామప్ప)ఏప్రిల్18(జనం సాక్షి):-**ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామప్ప దేవాలయంలో కేంద్రపు రావస్తు శాఖ ఆధ్వర్యంలో ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసిల్దార్ గిరిబాబు హాజరై ఫోటో ఎగ్జిబిషన్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పురావస్తు అధికారులు మాట్లాడుతూ భారతదేశంలో మూడు వేలకు పైగా కేంద్రపురావస్తు శాఖ ఆధ్వర్యంలో వారసత్వ కట్టడాలను పరిరక్షిస్తున్నామని ఇందులో 43 యునోస్కో గుర్తించిన ప్రపంచ వారసత్వ కట్టడాలు ఉన్నాయని ఆ ప్రపంచ వారసత్వ కట్టడాల ఫోటో ఎగ్జిబిషన్ను రామప్పలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వారసత్వ కట్టడాలను సంరక్షించడంలో ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఆర్కియాలజిస్ట్ సాయి కృష్ణ సీనియర్ సిఏ అజిత్,ఆర్ఐ లు రమేష్,సుధాకర్,సీనియర్ అసిస్టెంట్ రాజు, కేంద్ర పురావస్తు,గార్డెన్, దేవాదాయ శాఖల సిబ్బంది, టూరిస్ట్ పోలీస్ లు, టూరిజం గైడ్స్ పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

**గూడూరు,ఏప్రిల్18(జనంసాక్షి):**వచ్చే విద్య సంవత్సరానికి బడి ఈడు పిల్లలందరిని బడిలో చేర్పించాలని ఏసిఎం ఓ,ధరవత్ రాము లు,ఏటిడిఓ భాస్కర్ అధికారులను కోరారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం గూడూరు మండల కేంద్రంలో ఆశ్రమ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం అమృత అధ్యక్షతన సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా దార వత్ రాములు,ఏటిడిఓ భాస్కర్ హాజరైనారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఐటీడీఏ పరిధిలో ఉన్నటువంటి జిపిఎస్ పాఠశాలను బలోపేతం చేయడానికి మరియు మూత పడిన పాఠశాలలను రీఓపెన్ చేయడానికి సమావేశం ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. అదేవిదంగా ఈనెల 20నుండి,26 వరకు నిర్వహించే బడిబాట కార్యక్రమంలో పాల్గొని,బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని కోరారు. ప్రతి గ్రామంలో విద్యార్థులు పాఠశాలకు వచ్చే విధంగా, ప్రతి నెల పేరెంట్స్ మీటింగ్ పెట్టాలని,ప్రభుత్వం నుండి వచ్చే రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ

ఈ కార్యక్రమంలో జిసిడిఓ విజయ,డిఆర్పి శ్రీకాంత్ ,హెచ్ఎం. టి.అమృత, ఈ. సురేందర్ రావు,వి ప్రసాద్,సిఆర్పి లు ధర్మసోత్ వాలు,హెచ్ శ్రీనివాస్,టీ సంపత్ రావు, ఉపాధ్యాయులు ముయ్యబోయిన వెంకన్న, మోకాళ్ళ వెంకన్న,మేడ వెంకన్న,సుంచ లక్ష్మయ్య,రేగ సాంబయ్య,సుంచ బాలయ్య, దారం శ్రీనివాస్,ధనసరి, మంజుల,వనిత,ఈసం వినోద, తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమకారుల సదస్సుకు బయలుదేరిన మండల ఉద్యమకారులు



**శాయంపేట, ఏప్రిల్ 18 ( జనం సాక్షి)**శాయంపేట మండల కేంద్రం నుండి తెలంగాణ రాష్ట్ర స్థాయి ఉద్యమకారూల సదస్సు కు, తెలంగాణ ఉద్యమకారురాలు ఎమ్మెల్సీ విజయశాంతి హాజరవుతున్న సందర్భంగా మండలంలో ఉన్న అన్ని గ్రామాల నుండి భారీ ఎత్తున తెలంగాణ ఉద్యమకారు బయలుదేరారు. ఈ కార్యక్రమాన్ని శాయంపేట మండల సర్పంచ్ చింతల ఉమా రవిపాల్, ఉప సర్పంచ్ ధైనంపల్లి సుమన్ జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పొడి శెట్టి గణేష్, మండల అధ్యక్షుడు ఈమ్మడిశెట్టి రవీందర్ మాట్లాడుతూ ..కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా హామీలను అమలు చేయాలని అన్నారు. 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ త్వరగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హానమకొండ జిల్లా ఉపాధ్యక్షులు గిద్దె మారి సురేష్ , పల్లె బోయిన సారయ్య, జిల్లా యూత్ అధ్యక్షుడు కొమ్ముల శివ ,జిల్లా కోఆర్డినేటర్ తుడుం వెంకటేష్ ,మండల యూత్ అధ్యక్షుడు ముంజల నాగరాజు గౌడ్ ,బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ, ఉద్యమకారులు పాల్గొన్నారు.

## సోన్ సూత్ ఫౌండేషన్ సహకారంతో శ్వాస కోశ మిషను



**గంగారం ఏప్రిల్ 18 (జనం సాక్షి)**కోమట్ల గూడెం కోదండ రామాలయం లో గోమాస తిరుపతమ్మ గారికి శ్వాసకోశ సంబంధించిన శ్వాస కోశ మిషను సోన్ సూత్ ఫౌండేషన్ సహకారంతో రామాలయంలో గౌరవ ఆలయ కమిటీ చైర్మన్ వైద్య కమిటీ చైర్మన్ కార్యనిర్వాహణ కమిటీ అధ్యక్ష మరియు కమిటీ సభ్యులు గ్రామ పెద్దల చేతుల మీదగా అందించడం జరిగిందితీవ్ర అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న తిరుపతమ్మ గారు మరియు వారి కుటుంబ సభ్యులు ఆలయ కమిటీనీ సంప్రదించడం ద్వారా ఆలయ కమిటీ చైర్మన్ గారు తక్షణమే స్పందించి ఆయా మిషన్ ని సోన్ సూదు ఫౌండేషన్ ద్వారా తెపించి ఇవ్వడం జరిగింది ఈ సందర్భంలో చైర్మన్ గారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో ఎటువంటి సేవలకైనా కోదండ రామాలయ కమిటీ ఎప్పటికీ సిద్ధంగా ఉంటుందని తెలియజేశారు ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# మొక్కజొన్న రైతులపై ప్రభుత్వ నిర్లక్ష్యం వీడాలి: ఏఐకేఎంఎస్ డిమాండ్



**కొత్తగూడ ఏప్రిల్ 18 జనంసాక్షి :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని , అధికారుల నిర్లక్ష్యం వల్ల అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అఖిల భారత రైతు కూలీ సంఘం, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ప్రతినిధి బృందం మండిపడింది. శనివారం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని గాంధీ నగర్ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన బృందం, రైతుల సమస్యలను అడిగి తెలుసుకుంది.?ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు బుర్కా వెంకటన్న మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో గన్నీ సంచుల (గోనె సంచులు) పంపిణీ అస్తవ్యస్తంగా మారిందన్నారు.గన్నీ సంచుల జాప్యం తో రైతులకు చుక్కలు చూపిస్తున్నారు. వాతావరణం ఎప్పుడు మారుతుందో తెలియక, వర్షం వస్తే పంట తడిసిపోతుందనే భయంతో రైతులు బిక్కుబిక్కుమంటూ కళ్ళాల్లోనే పడిగాపులు కాస్తున్నారు. అధికారులు వెంటనే యుద్ధ ప్రాతిపదికన సంచులు పంపిణీ చేయాలి అని డిమాండ్ చేశారు. అదేవిధంగా గంగారం మండలంలో సైతం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు.రవాణా భారం.. పెరిగిన కిరాయిలు:కొనుగోలు కేంద్రాలు రెండు ఉండటం వల్ల రైతులు పండించిన పంటను తరలించేందుకు కిలోమీటర్ల కొద్దీ ప్రయాణించాల్సి వస్తోందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్రాలు దూరంగా ఉండటం వల్ల ట్రాక్టర్ కిరాయిలు భారంగా మారాయని రైతు సంపాదించే దాంట్లో సగం రవాణాకే పోతోంది. వెంటనే గ్రామాల్లో అదనపు సబ్-సెంటర్లను ఏర్పాటు చేసి రైతులకు రవాణా భారం తగ్గించాలి అని పేర్కొన్నారు. అలాగే కేంద్రాల వద్ద తూర్పార పట్టే ఎలక్ట్రిక్ మిషన్లు తక్కువగా ఉన్నాయని, వాటి సంఖ్యను వెంటనే పెంచాలని కోరారు.?కింటాకు రూ. 3,000 మద్దతు ధర కావాలి:ఎండ తీవ్రత దృష్ట్యా కొనుగోలు కేంద్రాల వద్ద నీడ, తాగునీరు వంటి కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని బృందం విమర్శించింది. రైతు శ్రమకు తగిన గుర్తింపు ఉండాలంటే మొక్కజొన్నకు కింటాకు 3,000 రూపాయల మద్దతు ధర చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు బూర్క బుచ్చి రాములు, గజ్జి సోమయ్య, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు పుల్లన్న, శ్రీశైలం, లతో పాటు ఈసం సారయ్య, జామ్లు, ఈసం జగ్గారావు, సువర్ణపాక నరసయ్య (బాబీ), తాళ్లపెల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.మార్క్ పేడ్ డిఎం శ్యాం కుమార్' జనంసాక్షి 'కి వివరణ: అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం వద్ద గన్ని సంచులు రైతులకు ఇవ్వడంలో జాప్యం పై నిరసన తెలుపడం పట్ల జనం సాక్షి జిల్లా అధికారిని వివరణ అడగగా మా దృష్టికి వచ్చిందని సెంటర్ నిర్వాహకులు అడిగినట్లయితే గన్ని సంచులు పంపిస్తామని అన్నారు. రైతుల ఇబ్బంది దృశ్య మరిన్ని సెంటర్లపై అడగగా ప్రపోజల్స్ పంపడం జరిగిందని తెలిపారు.రైతులు ఎలాంటి ఇబ్బంది చెందాల్సిన అవసరం లేదని గన్ని సంచులు కొత్తగూడకు అధిక మొత్తంలో పంపిస్తామని తెలిపారు .

# నియోజకవర్గ పోరాటంలో ప్రాణాత్యాగాలకైనా సిద్ధం

**గూడూరు,ఏప్రిల్18(జనంసాక్షి ):**గూడూరు మండలాన్ని ప్రత్యేక నియోజకవర్గంగా సాధించే వరకు ప్రాణాత్యాగాలకైనా సిద్ధామని యువజన జేఏసీ నాయకులు తెలిపారు.ఈ నెల 23న గూడూరు అంగడి సెంటర్‌లో నిర్వహించనున్న యువజన జేఏసీ భారీ సమావేశాన్ని విజయవంతం చేయాలని యువజన జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు.శనివారం గూడూరు మండల కేంద్రంలోని అంగడి ఆవరణలో నిర్వహించిన యువజన జాయింట్ యాక్షన్ కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య సలహాదారులు పెదకాసు కుమారస్వామి,వాంకుడోత్ కటార్ సింగ్, కాయితోజు దేవేంద్ర చారి మాట్లాడుతూ నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా కొత్తగూడ, గంగారాం, కేసముద్రం, గూడూరు మండలాలను కలిపి గూడూరు నియోజకవర్గంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.నియోజకవర్గలక్ష్య సాధన కోసం పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఒక్కటై పోరాటానికి సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు.ఈ నెల 23న,గూడూరు మండల కేంద్రంలో జరిగే "చలో గూడూరు" కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశానికి వివిధ కుల సంఘాలు, యువజన, విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు,గూడూరు మండలంలోని అన్ని గ్రామాల నుంచి యువకులు, విద్యావంతులు,మేధావులు,కార్మిక వర్గాలు,



ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలల నివాళులర్పించారు.యువజన జేఏసీ స్టీరింగ్ నూతన కమిటీ ఎన్నిక.ముఖ్య సలహాదారులుగాపెదకాసు కుమార స్వామి, వంకుడోత్ కటార్ సింగ్, కాయితోజు దేవేంద్ర చారి, కొట్టెం ముఖర్జీ,దారావత్ కిషన్,నామని సదానందం, అక్కినపల్లి సదయ్య లు ఎన్నికయ్యారు.యువజన జేఏసీ స్టీరింగ్ కమిటీ సభ్యులుగా బానోత్ రామన్న నాయక్,భూక్యా సురేష్ నాయక్,ఎండీ రహీం పాషా పెసరి శివ,పొడిశెట్టి సురేష్,భాషిపాక నవీన్ చీదురు హరీష్ బానోత్ విజయ్ కుమార్ నూకల అశోక్,జల్లి యాకయ్య, మాలోత్ రాజారాం,ముదురు బిక్షపతి,మండల కుమార్, పాపని రమేష్,పుట్ట ఐలయ్య, భూపతి శ్రీనివాస్,దోమ రాము,దారా అనిల్,తదితరులు ఎన్నికయ్యారు.

# ములుగులో సేవా స్ఫూర్తి చాటిన 5వ బెటాలియన్‌చల్వాయి

## రక్తదాన శిబిరంలో అగ్రస్థానం

**గోవిందరావుపేట ఏప్రిల్లు (జనం సాక్షి).** 18.04.26 జిల్లా కలెక్టర్ టీ స్ దివాకర గారి ఆధ్వర్యంలో, టీజీవో మరియు టీఎన్జీవో సంఘాల సహకారంతో. తలసేమియా వ్యాధి రోగుల కోసం ములుగు జిల్లాలో రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో 5వ బెటాలియన్ సిబ్బంది చురుకైన పాత్ర పోషించారు.కమాండెంట్ కె. సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు 5వ బెటాలియన్ అధికారులు మరియు సిబ్బంది. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. లిముఖ్యంగా, ఈ శిబిరంలో పాల్గొన్న వారిలో అత్యధిక సంఖ్యలో ( సుమారు 50) రక్తదానం చేసిన.. యూనిట్‌గా 5వ బెటాలియన్ నిలిచింది అనే విషయం విశేషంగా చెప్పుకోదగ్గది.లి తలసేమియా వ్యాధి రోగులకు రక్తదానం ఎంత అవసరమో ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించబడింది. సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని అనేక ప్రాణాలను రక్షించే సేవలో



భాగస్వాములయ్యారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ సహాయ కమాండెంట్ అనిల్ కుమార్, ఆర్ ఐ శ్రీనివాస్ చారి,ఆర్ ఎస్ ఐ లు సందీప్, రంజిత్, అనిల్. పాల్గొన్నారు

# అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ్



**మహా ముత్తారం ఏప్రిల్ 18 (జనం సాక్షి)** అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం జరిపించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని మాదారం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో శ్రీమంతం మరియు చిరుధాన్యాలతో వంటలు చేయడం జరిపించారు. గర్భిణీ బాలింతలు యుక్త వయసు బాలికలకు పోషణ ఆహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన అధికారి సిడిపిఓ రాధిక మహాదేవపూర్ వారు పాల్గొని వారు మాట్లాడుతూ పోషక ఆహారాలు తీసుకోవాలని, విటమిన్స్ మినరల్ కలిగిన చిరుధాన్యాలు కలిగిన ఆహారం తీసుకోవడం వలన ప్రయోజనం ఉంటుందని సూచించారు. సూపర్వైజర్ నాగరాణి మాట్లాడుతూ ప్రతి గర్భిణీ బాలింతలు అంగన్వాడి కేంద్రాలలో తప్పనిసరి ఆరోగ్యం లక్ష్మీ భోజనం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెల్లంకొండ లక్ష్మి వార్డు సభ్యురాలు పొలం రామ, డాక్టర్ రాజకుమారి, ఏఎన్ఎం రజిత, ఆశ వర్కర్ శైలజ, అంగన్వాడి టీచర్ లత, పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి, గర్భిణీలు బాలింతలు చిన్నారులు పాల్గొన్నారు.

# ఎదేచ్చగా విధులను విస్మరిస్తున్న వ్యవసాయ అధికారిని

## రైతులకు సలహాలు సూచనలు

## ఇబ్బందులు పడుతున్న రైతులు

**భీమిని ఏప్రిల్ 18 జనం సాక్షి** భీమిని మండలంలో వ్యవసాయ అధికారినిగా విధులు నిర్వహిస్తున్న యమునాదురుగా సమయపాలన పాటించకుండా. విధులను యదేచ్చగా విస్మరిస్తూ ఇష్టారీతిన వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తోంది. రైతులు తమ సమస్యలను విన్నవించుకోవటం కోసం కార్యాలయానికి వెళ్తే కార్యాలయంలో ఎప్పుడు ఖాళీ కూర్చునే దర్శనమిస్తోంది దీంతో రైతులు నిరాశతో



వెలుగు తిరుగుతూ అధికారిని సక్రమంగా విధులు నిర్వహించడం లేదని వాపోతున్నారు. రైతులకు ఆధునిక వ్యవసాయ విధానంపై అవగాహన కలిగించాల్సిన అధికారిని ఒకనాడు కూడా గ్రామాల్లో కనిపించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. నవమాత్రంగా అవగాహన కల్పించినట్లు ఫోటోలు పెడుతూ అధికారులను తప్పుదోవ పట్టిస్తూన్నట్లు తెలుస్తోంది. ఉదయం 10 గంటలకు కార్యాలయంలో ఉండాల్సిన అధికారిని 11:40 అయిన కార్యాలయానికి రావడం లేదు కార్యాలయానికి వచ్చిన రైతులు అధికారులకు ఫోన్ చేసి అడిగితే నేను విగాములో ఉన్నాను మరోచోట రైతులతో మాట్లాడుతున్నానని చెప్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా గ్లైపోసిట్ పత్తి విత్తనాలు గ్లైఫోసిస్ ద్రావణం వినియోగంపై అవగాహన కల్పించి రైతులు వాటిని వినియోగించకుండా చూడాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ ఇవేవీ రైతులకు తెలియపరచడం లేదని రైతులు అంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ విషయంపై దృష్టి సారించి సక్రమంగా విధులకు హాజరయ్యేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

# ఆరైవ్, అలైవ్ నిబంధనలు పాటిస్తున్న వాహనదారులకు

## అభినందనలు వాహనానికి స్టిక్కర్లు అంటిస్తున్న పోలీసులు

**పాలకుర్తి, ఏప్రిల్ 18(జనంసాక్షి)** ఆరైవ్, అలైవ్ కార్యక్రమంలో భాగంగా నిబ్బంధనలు తుచ తప్పకుండా పాటిస్తున్న వాహనదారులకు అభినందిస్తూనే, వారి వాహనాలకు చాంపియన్ స్టిక్కర్లను అతికించే కార్యక్రమాన్ని శుక్రవారం పాలకుర్తి పోలీసులు చేపట్టారు. ఈ సందర్భంగా ఏస్సై దూలం పవన కుమార్ మాట్లాడుతూ ప్రమాదాలు నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆరైవ్, ఆలైవ్ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. మండలంలో అన్ని వర్గాల ప్రజలను రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమాలను చేపట్టినట్లు వివరించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత పట్ల అవగాహనతో పాటు బాధ్యతగా వ్యవహారించా లని సూచించారు. అదే విధంగా ప్రమాదాల నివారణకు ప్రతి పౌరుడు బాధ్యతగా హెల్మెట్ ధరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సోంరెడ్డి, కానిస్టేబుల్ రవి. తదితరులు ఉన్నారు.



# తెలంగాణను అవమానించే వ్యాఖ్యలు చేసిన తేజస్వి సూర్య క్షమాపణ చెప్పాలి

- మహిళా బిల్లు అమలులో కేంద్రం అలసత్వం
- మోదీపై సుగుణక్క ఘాటు విమర్శలు



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18(జనంసాక్షి):** తెలంగాణ తల్లి మనోభావాలను దెబ్బతీసేలా, అమరుల త్యాగాలను అవమానించేలా బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తేజస్వి సూర్య వ్యాఖ్యలకు నిరసనగా ఆసిఫాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆయన చిత్రపటంతో ఉన్న ఫ్లెక్సీని దగ్ధం చేశారు. అనంతరం డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సుగుణక్క మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అవహేళన చేస్తూ మాట్లాడితే సహించబోమని, ఇటువంటి వ్యాఖ్యలు పునరావృతమైతే తీవ్రంగా ప్రతిఘటిస్తామని ఆమె హెచ్చరించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా తేజస్వి సూర్య వ్యాఖ్యానిస్తుండగా, బీజేపీకి చెందిన తెలంగాణ ఎంపీలు, కేంద్ర మంత్రులు మౌనం వహించడం దురదృష్టకరమని విమర్శించారు. ధనబలం, అధికార బలంతో లోక్‌సభకు చేరిన కొందరు బీజేపీ ఎంపీలకు కనీస అవగాహన లేదని, అలాంటి వారికి వారి పార్టీ అయినా బాధ్యత నేర్పాలని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారత్–పాక్ విభజనతో పోల్చడం అత్యంత దుర్మార్గమైన వ్యాఖ్యగా అభివర్ణించారు. ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన తేజస్వి సూర్యపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రధాని నరేంద్ర మోదీ విభజనపై విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసిన సందర్భాలు ఉన్నాయని, అదే భావజాల ప్రభావమే ఇప్పుడు తేజస్వి సూర్య మాటల్లో ప్రతిబింబిస్తోందని విమర్శించారు. తెలంగాణ బీజేపీ ఎంపీలకు పౌరుషముంటే ఈ వ్యాఖ్యలను బహిరంగంగా ఖండించాలని ఆమె సవాల్ విసిరారు. అలాగే మహిళా బిల్లుపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సుగుణక్క విమర్శించారు. దేశ సంపదను ఆదాని, అంబానీ వంటి కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతున్న విషయం ప్రధాని మోదీకి బాగా తెలుసని, ఆయనకు తల్లి, భార్య ఉన్న వారిని చూసుకునే సంస్కారం కూడా లేదని విమర్శిస్తూ, అలాంటి నాయకత్వానికి మహిళల సాధికారత అంటే ఏమిటో తెలియదని మండిపడ్డారు. మహిళలకు తగిన ప్రాతినిధ్యం కల్పించే విషయంలో కేంద్రం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని, డి లిమిటేషన్ తో సంబంధం లేకుండా మహిళా బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. మహిళా సాధికారతకు కట్టుబడి ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ మహిళల హక్కుల కోసం పోరాడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, డిసిసి కార్యవర్గ సభ్యులు, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని రాష్ట మంత్రిని కోరిన ఆడే గజేందర్

**నెరడిగొండ ఏప్రిల్18(జనంసాక్షి):** పేద కుటుంబాలు ఇంకా ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురుచూస్తున్నాయని,ప్రజల గృహ సమస్యలను పరిష్కరించేందుకు బోథ్ నియోజకవర్గానికి అదనపు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల్ చారి తోకలిసి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ కోరినట్లుపేర్కొన్నారు.శనివారం ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ బోథ్ నియోజకవర్గంలో పేద కుటుంబాలు ఇంకా ఇళ్ల కోసంఎదురుచూస్తున్నాయని వారికి గృహ వసతి కల్పించడంఅత్యవసరమని మంత్రికి వివరించారు. ముఖ్యంగా అర్హులైన లబ్ధిదారులకు అదనపు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని,బోథ్ నియోజకవర్గానికి సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ మాజీ బోథ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరసింహ దాస్ మాజీ ప్యాక్స్ డైరెక్టర్ చట్ల ఉమేష్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి యువ నాయకుడు అలపాటి అచ్యుతానంద రెడ్డి యండి సద్దాం హీరా సింగ్ రాహిల్ తదితరులు ఉన్నారు.



## డిఆర్‌డిఓ విజయలక్ష్మికి ఘన సన్మానం

**కడెం, ఏప్రిల్ 18(జనం సాక్షి) :** ఇటీవల ప్రభుత్వ అవార్డు అందుకున్న సందర్భంగా నిర్మల్ డిఆర్డిఓ విజయలక్ష్మిని కడెం మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం రోజున కడెం మండల ఐకెపి ఎపిఎం జి గంగాధర్ ఆధ్వర్యంలో ఐకెపి సీసీలు, ఉద్యోగులు, సిబ్బంది కలిసి ఆమెకు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె సేవలను కొనియాడు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి అత్యున్న స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సీసీలు మల్యాల స్వామి, జాడి నరసయ్య, విష్ణువర్ధన్, జాడి పద్మజ, జ్యోతి తదితర సీసీలు ఉద్యోగులు పాల్గొన్నారు.

## రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్



**ఖానాపూర్ ఏప్రిల్ 18 (జనం సాక్షి) :** నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ కోరారు. శనివారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మొక్కజొన్న క్వింటాల్ కు రూపాయలు 2400 మద్దతు ధర ప్రభుత్వం వర్తింపజేస్తుందని అన్నారు. రైతులు దళారీలను నమ్మి మోసపోవద్దని శ్రమించి పండించిన పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో విక్రయించి రైతులు లాభాలు గడించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లు పడిగల భూషణ్, అబ్దుల్ మజీద్, ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, ఏడిఏ సుజాత లతోపాటు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా బిల్లు అడ్డుకున్న పార్టీలకు తగిన బుద్ధి చెపుతాం

**బీజేపీ కౌన్సిలర్ రావుల రమ్య**



**నిర్మల్ బ్యూరో, ఏప్రిల్18 (జనంసాక్షి) :** పార్లమెంట్‌లో మహిళా బిల్లు అడ్డుకోవడం ద్వారా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మహిళల పట్ల ఉన్న తమ వైఖరిని బయటపెట్టాయని బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్ రావుల రమ్య విమర్శించారు.శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం మహిళల సాధికారత కోసం కట్టుబడి పనిచేస్తోందని ఆమె పేర్కొన్నారు. డీలిమిటేషన్ ద్వారా పార్లమెంట్ స్థానాల సంఖ్యను పెంచి, మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించే దిశగా చర్యలు తీసుకుంటే, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుట్రపూరితంగా బిల్లును అడ్డుకున్నాయని అన్నారు. 2023లో ఈ బిల్లుకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ ఇప్పుడు వివిధ కారణాలు చూపుతూ వ్యతిరేకించడం రాజకీయ దోబూచులాటకు నిదర్శనమని విమర్శించారు. మహిళలు అధికారంలోకి రావడం ఆ పార్టీలకు ఇష్టం లేదని ఆరోపించారు.మహిళలు ఈ విషయాలను గుర్తుంచుకుని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని, మహిళా శక్తిని చాటుతూ మోదీ ప్రభుత్వానికి అండగా నిలవాలని రావుల రమ్య పిలుపునిచ్చారు.

## ఈనెల 20 నుండి సార్వత్రిక పదవ, ఇంటర్ పరీక్షలు

**నిర్మల్ ఏప్రిల్18 (జనం సాక్షి):** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 20 నుండి 27 వరకు పదవ మరియు ఇంటర్ పరీక్షలు జిల్లా వ్యాప్తంగా 9 పరీక్ష కేంద్రాలలో నిర్వహిస్తున్నట్లు విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న తెలిపారు .పదో తరగతి పరీక్షకు జిల్లాలో 4953 విద్యార్థులు ,ఇంటర్మీడియట్ పరీక్షకు 3738 విద్యార్థులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో పదవ తరగతి కొరకు నిర్మల్ లో సోమవారపేట హై స్కూల్ ,ఖస్బ హై స్కూల్, ఆశ్రమ బాలికల పాఠశాల, బైంసాలో కిసాన్ గల్లి బాలికల పాఠశాల, ఆశ్రమ బాలికల పాఠశాలలో కేంద్రాలుగా కలవని చెప్పారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ విద్యార్థుల కొరకు నిర్మల్ లో జుమ్మేరత్ పేట్ పాఠశాల ,ఈదుగాం పాఠశాల, మంజులాపూర్ పాఠశాలలు, బైంసాలో ప్రభుత్వ పాఠశాల మదీనా కాలనీలో పరీక్ష కేంద్రాలు కలవని వెల్లడించారు. ఈ పరీక్షల నిర్వహణ కోసం 20 మంది విద్యార్థులకు ఒక ఇన్విజిలేటర్ చొప్పున నియమించినట్లు తెలియజేశారు .అదేవిధంగా ప్రతి కేంద్రానికి చీఫ్ సూపరిండెంట్, డిపార్ట్మెంటల్ అధికారులను నియమించినట్లు చెప్పారు .ప్రతి పరీక్ష కేంద్రంలో సెట్టింగ్ స్క్వాడ్ ను ఉంచుతున్నట్లు వెల్లడించారు. పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ సిబ్బంది పోలీస్ సిబ్బంది ఉంటారని వెల్లడించారు. ఈ పరీక్షలు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మరియు పగలు 2. 30 నుండి సాయంత్రం 5:30 వరకు జరగనున్నట్లు వెల్లడించారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు కచ్చితంగా హాల్ టికెట్ తో పాటు ఏదైనా ప్రభుత్వ చే జారీ చేయబడిన ఒరిజినల్ గుర్తింపు కార్డు వెంట తీసుకొని రావాలని ఆయన విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లను వెబ్సైట్ నుంచి ఆన్లైన్లో డౌన్లోడ్ చేసుకోవాలని పేర్కొన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలలో ఏర్పాట్లను పూర్తయినట్లు తెలియజేశారు.

## ఆరివ్ ఆలివ్ రోడ్డు భద్రత అవగాహన



**సారంగాపూర్,ఏప్రిల్18(జనం సాక్షి) :** ఆరివ్ ఆలివ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా శనివారం రోజు ద్విచక్ర వాహనాలు నడుపుతున్న మైనర్ పిల్లలకు కౌన్సిలింగ్ నిర్వహించారు.వారి తల్లితండ్రులను పిలిచి, మైనర్ పిల్లలకు నడపడానికి ద్విచక్ర వాహనాలు ఇవ్వరాదని,వారు ప్రమాదాలకి కారణమైతే ద్విచక్ర వాహన యజమానుల పైన కూడా కేసు నమోదు అవుతుందని హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ప్రేమ్ సింగ్,ప్రణీత్ రెడ్డి,లింగరం పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టానికి ఉరేస్తున్న మోడీ ప్రభుత్వం

- ఫోటోలు తీసే విధానాన్ని రద్దు చేయాలి
- ఐఎన్‌టియుసి మండల అధ్యక్షుడు మారేపల్లి రాజేందర్

**శాయంపేట,ఏప్రిల్ 18 (జనం సాక్షి) :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఎంజీఎన్ఆర్ జి ఏ అమలులో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతూ గ్రామీణ కార్మికుల జీవనోపాధిని దెబ్బతీస్తోందని భారత జాతీయ కాంగ్రెస్ కార్మిక సంఘం ఐఎన్టియుసి మండల అధ్యక్షులు మారపల్లి రాజేందర్ విమర్శించారు. శనివారం ఆయన మాట్లాడుతూ గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తూ రెండు పూటల భోజనం అందిస్తున్న ఈ చట్టాన్ని బలహీనపరిచే విధంగా చర్యలు తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రస్తుతం అమలు చేస్తున్న కేవైసీ విధానం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పని ప్రదేశాల్లో నెట్ సౌకర్యం సరిగా లేకపోవడం వల్ల ఫోటోలు అప్లోడ్ చేయలేక కూలీలు పనిదిన వేతనాలు కోల్పోతున్నారని అన్నారు. ఫోటో నమోదు కాకపోతే ఆ రోజు కూలి కూడా దక్కని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**ఎంపీడీవో రాధ రాథోడ్**



**ఖానాపూర్ ఏప్రిల్ 18 (జనం సాక్షి) :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తి చేయాలని ఎంపీడీవో రాధా రాథోడ్ అన్నారు. శనివారం మండలంలోని కోలాంగూడ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఆమె పరిశీలించారు. అనంతరం ప్రైమరీ పాఠశాలలను సందర్శించి మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. అలాగే నర్సరీని సందర్శించి ప్రజలకు ఉపయోగపడే పండ్ల మొక్కలతోపాటు ఔషధ మొక్కలను పెంచాలని ఉన్నారు. ఆమె వెంట ఎంపీఓ రత్నాకర్ రావు కార్యదర్శులు ఉన్నారు.

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

**తరిగొప్పుల (జనంసాక్షి) :** తరిగొప్పుల మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర మహిళల అభ్యున్నతికి, సాధికారత కోసం 33శాతం మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు ను ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెడితే కాంగ్రెస్ మరియు ఇండియా కూటమి నేతలు అందరూ మహిళా బిల్లును అడ్డుకుని బిల్లు పాస్ కాకుండా చేయడాన్ని నిరసిస్తూ ఈరోజు తరిగొప్పుల మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈసందర్బంగా అధ్యక్షులు మాట్లాడుతూ నిన్నటి రోజున పార్లమెంట్ సాక్షిగా మహిళల ఆత్మగౌరవం దెబ్బతినే విధంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిందని అన్నారు మహిళలకు కాంగ్రెస్ పార్టీ నమ్మక ద్రోహం చేసింది అని,చట్ట సభల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని కాంగ్రెస్ పార్టీ



అడ్డుకుని మహిళాలోకానికి తీవ్ర అన్యాయం చేసింది అని ఉన్నారు, ప్రధాని నరేంద్ర మోడీ 33శాతం మహిళా బిల్లు ను అమోదింపజేసి మహిళలకు చట్ట సభల్లో సముషిత స్థానం కల్పించి నారీ శక్తి ని భారత్ అభివృద్ధి లో భాగస్వాములు చేయడానికి ప్రయత్నాలు చేస్తుంటే మహిళల నాయకత్వాన్ని ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ మరియు దాని మిత్రపక్షాలు మహిళా బిల్లును అడ్డుకుని తాము మహిళా అభ్యున్నతికి వ్యతిరేకులమని మరో సారి నిరూపించుకున్నారని అన్నారు కాబట్టి రాబోయే రోజుల్లో మహిళ లోకం కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు , ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ప్రధాన కార్యదర్శి పబ్బోజు రాం బ్రహ్మచారి, కొన్నే రాజు, యువమోర్చా మండల అధ్యక్షులు చిలువేరు వెంకటేష్ గౌడ్ , యువ మోర్చా జిల్లా నాయకులు పెద్ద మేన రాజు యాదవ్ ,కిసాన్ మోర్చా జిల్లా నాయకులు జీల సతీష్ యాదవ్, బీసీ మోర్చా మండల అధ్యక్షులు కావటి రాజు , బూత్ అధ్యక్షులు భూక్య శ్రీకాంత్ నాయక్ , గుగులోత్ అనిల్ నాయక్ అంకం నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## జనగణన శిక్షణ తరగతులు

**నల్లబెల్లి, ఏప్రిల్ 18 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శని, ఆది, సోమ వారాలల్లో జనగణన మొదటి విడత శిక్షణ తరగతులు జరుగుతున్నట్లు తహసిల్దార్ ముప్పు కృష్ణ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ జన గణన 2027 కు సంబంధించి మే 11 నుండి జూన్ 09 వరకు మండలంలోని అన్ని గ్రామాలలో జనగణన చేయడం జరుగుతుందన్నారు. అందుకు మండలంలో 85 హౌస్ లిస్టింగ్ బ్లాక్ లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇట్టి బ్లాక్ లలో 60 మంది ఎనుమరేటర్లు, పదిమంది సూపర్వైజర్లతో గణన 2027 చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద ఆదేశాలలు జారీ చేసినట్లు చెప్పారు. మొదటి విడతలో భాగంగా 33 మంది ఏనుమరేటర్స్, ఆరుగురు సూపర్వైజర్లతో జనగణన చేయుటకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు తహసిల్దార్ తో పాటు ఎంపీఓ రవి, మండల ప్లానింగ్, స్టాటిస్టికల్ అధికారి అనిల్ కుమార్, జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంత, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం పరిశీలన

**పర్వతగిరి, ఏప్రిల్18 (జనం సాక్షి) :** పర్వతగిరి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోళ్లు ఆలస్యంగా జరుగుతూ రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా విషయం సర్పంచ్ దృష్టికి తెచ్చారు. నేపథ్యంలో స్థానిక సర్పంచ్ చీదురు శంకర్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. మండల పరిధి గ్రామాలతో పాటు పరిసర గ్రామాల రైతులు అధిక సంఖ్యలో మొక్కజొన్నను మార్కెట్ యార్డుకు తీసుకురావడంతో యార్డు పూర్తిగా నిండిపోయిన పరిస్థితి ఏర్పడింది. శనివారం రోజున దాదాపు 8 వేల బస్తాలు మార్కెట్కు చేరుకున్నప్పటికీ, సరిపడా కొనుగోలు జరగకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మార్కెట్లో ఇప్పటికే ఉన్న మొక్కజొన్నకు కాంటాలు నిర్వహించాలంటే కనీసం 40 వేల బస్తాల సామర్థ్యం అవసరమని తెలుస్తోంది. ఈ సమస్యపై స్పందించిన సర్పంచ్ చీదురు శంకర్, పరిస్థితిని ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు మరియు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత

- పస్రాలో పోలీసుల విస్తృత వాహన తనిఖీలు

**గోవిందరావుపేట (జనంసాక్షి) :** మండలంలోని పస్రా పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం పోలీసులు విస్తృత వాహన తనిఖీలు చేపట్టి రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకే ఆదేశాలు, డీఎస్పీ కిషోర్ సూచనల మేరకు పస్రా సీఐ దయాకర్ పర్యవేక్షణలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్.కె తాజుద్దీన్ ఆధ్వర్యంలో ప్రధాన కూడలి వద్ద విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో వాహనదారుల నిర్లక్ష్యం. ముఖ్యంగా కార్ డ్రైవర్లు సీటు బెల్ట్ లేకుండా డ్రైవింగ్ చేయడం, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా రాష్ డ్రైవింగ్ చేయడం, ట్రిబుల్ రైడింగ్ చేయడం వంటి ఘటనలు కనిపించాయి. కొన్ని సందర్భాల్లో ఎలక్ట్రిక్ స్కూటీలపై ప్రయాణించే వారు కూడా హెల్మెట్ ధరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.



“మేము దగ్గర్లోనే వెళ్తున్నాం”, “ఇక్కడే స్థానికం” వంటి సాకులు చెబుతూ హెల్మెట్ ధరించకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని అధికారులు తెలిపారు. అయితే ప్రమాదం ఎప్పుడు, ఎక్కడ జరుగుతుందో ఎవరూ ఊహించలేరు. అలాంటి సమయంలో తలకు తీవ్ర గాయాలు తగిలి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని పోలీసులు హెచ్చరించారు.

## తాగు నీటికి ఇబ్బందులు రాకుండా చూడాలి

- గ్రామ సభలో అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే మురళీ నాయక్ వార్నింగ్


**గూడూరు, ఏప్రిల్18 (జనంసాక్షి ):** సీతానగరం గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాలలోని ప్రజలకు త్రాగు నీటికి ఇబ్బందులు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదేనని ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్ అన్నారు. శనివారం గూడూరు మండలంలోని సీతానగరం గ్రామంలో సర్పంచ్ భూక్య మంగీలాల్ నాయక్ అధ్యక్ష తన గ్రామ సమస్యలపై గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మురళీ నాయక్ హాజరైనారు. అనంతరం సీతానగరం గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాలలో ఉన్న సమస్యలను గ్రామాల వారీగా ఎమ్మెల్యే కు విన్నవించారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎండలు తీవ్రం కావడంతో గ్రామాలలోని ప్రజలు తాగ నీరుకు ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదేనని అన్నారు. గ్రామాలలోని



ప్రజలకు, రైతులకు ఏ సమస్య ఉన్న వెంటనే స్పందించి పరిష్కరించాలని,గ్రామాల నుండి సమస్యలు నా దగ్గరకు రాకూడదని అధికారులను హెచ్చరించారు. గ్రామాలలో ఉన్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ భూక్య మంగీలాల్ నాయక్, నెక్కొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి,ఉప సర్పంచ్ జలెందర్ రెడ్డి,ఎంపీడీఓ సత్యనారాయణ, అధికారులు, ప్రజాప్రతినిధులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**నల్లబెల్లి, ఏప్రిల్ 18 (జనంసాక్షి):** గ్రామాలల్లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎంపీఓ పసరగొండ రవి అన్నారు, శనివారం మండల కేంద్రంలోని



మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్పంచులకు 15వ ఆర్థిక సంఘం కార్యచరణ మార్గదర్శకాలను అతను వివరించారు. ఈ సందర్భంగా ప్రాథమిక గ్రాంట్లు, అనుబంధ గ్రాంట్లు, టైడ్ గ్రాంట్లు, అన్ టైడ్ గ్రాంట్ల ను ఏ ఏ పనులకు వినియోగించాలో వారికి వివరించారు. గ్రామాలల్లో ప్రస్తుత మౌలిక సదుపాయాల కల్పన వివరాలను సర్పంచ్ లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు, కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.



## అధైర్య పడద్దు అండగా మేం ఉన్నాం

- మండల గ్రామీణ వైద్యులు

**మల్హార్,ఏప్రిల్ 18(జనంసాక్షి) :** మండల పరదిలోని మల్లారం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందాడు. తోటి గ్రామీణ వైద్యులు మృతి చెందిన వైద్యుని కుటుంబానికి 7500 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అధైర్య పడద్దు అండగా మేము ఉన్నాం అని మృతుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల మండల అధ్యక్షులు కే.అశోక్, జిల్లా సంయుక్త కార్యదర్శి సి హెచ్.కుమార్ యాదవ్, మండల కోశాధికారి రాజయ్య, సుధాకర్, అజీమ్, రవీందర్,శ్రీధర్, జిల్లా మెంబెర్ శ్రీనాథ్, బాపురావు,శేఖర్, జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రభాకర్, మండల ప్రధాన కార్యదర్శి సమ్మయ్య పాల్గొన్నారు.

## చిట్యాలలో రాహుల్ గాంధీ చిత్రపటాలతో బీజేపీ నిరసన



**చిట్యాల, ఏప్రిల్ 18 (జనంసాక్షి) :** పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ పార్టీ అడ్డుకోవడం తగదని బిజెపి చిట్యాల మండలాధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో రాహుల్ గాంధీ చిత్రపటాలలతో నిరసన, ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రాహుల్ గాంధీ చిత్రపటాలను తగులబెట్టే క్రమంలో సమాచారం తెలుసుకున్న పోలీసులు వచ్చి అడ్డుకోవడం తోపాటు ధర్నా విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శిలు రావుల రాకేష్, మైదం శ్రీకాంత్, బిజెపి సీనియర్ నాయకులు గజనాల రవీందర్, గుండ సురేష్, కత్తుల ఐలయ్య, రాయిని శ్రీనివాస్, చింతల రాజేందర్, గుండ మణికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఐదు కిలోల కణతి వెలికితీత

**బచ్చన్నపేట, ఏప్రిల్ 18 (జనంసాక్షి):** జనగామ జిల్లా కేంద్రంలోని ప్రముఖ ప్రైవేట్ హాస్పిటల్ రవళి నర్సింగ్ హోమ్ హాస్పిటల్లో కరీంనగర్ జిల్లా చెందిన చంద్రగిరి ఉమా( 44 ) భర్త సంతోష్



కుమార్ కొద్దిరోజుల నుండి కడుపునొప్పితో బాధపడుతూ రవళి నర్సింగ్ హోమ్ కు వచ్చింది పర్యవేక్షణలో ఉమా పేషంటును చూసి అన్ని స్కానింగ్ రిపోర్టులు బ్లడ్ టెస్ట్ లు ఈసీజీ ఎక్స్రేలో చేసిన తర్వాత కణతి ఉన్నదని స్కానింగ్ రిపోర్ట్ లో ఉన్నదని వెంటనే ఆపరేషన్ చేసి కణతి తీయాలని డాక్టర్ చెప్పారు శనివారం పేషంటును ఆపరేషన్ థియేటర్ తీసుకెళ్లి దాదాపు నాలుగు గంటలు ఆపరేషన్ చేసి కడుపులో నుండి కణతి తొలగించారు. డాక్టర్ సిహెచ్ రాజ మౌళి ఎమ్మెస్ సర్జన్ డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ డాక్టర్ వినోద్ కుమార్ డాక్టర్ రఘు అనుస్తీస్థియ ఆధ్వర్యంలో ఆపరే షన్ చేసి 5 కిలోల కణతి బయటికి తీశారు. ఆపరేషన్ చేసిన త ర్వాత కుటుంబ సభ్యులతో మాట్లాడడం జరిగిందని బచ్చన్న పేట మండల కేంద్రానికి చెందిన డాక్టర్ రాజమౌళికి ఆపరేషన్లో అసిస్టెంట్గా పని చేసిన అల్వాల రమేష్ తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆపరేషన్ అసిస్టెంట్ అలిసేరి శ్రీనివాస్, మో ర్తాల ప్రభాకర్, కుంట మల్లేష్, సిద్దు, సిస్టర్స్ సరోజినీ, రాధా పాల్గొన్నారు.

# మహిళా శక్తికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- హన్మకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ..
- ఉమ్మడి వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ సమీక్షా సమావేశం
- అధ్యక్షత వహించిన టీపీసీసీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ



హనుమకొండ ప్రతినిధి ఏప్రిల్ 18 (జనం సాక్షి) :హన్మకొండలోని జిల్లా కాంగ్రెస్ కమిటీ భవనంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ సమీక్షా సమావేశం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. టిపిసిసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ గారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రవేశపెట్టిన 'మహాలక్ష్మి' పథకం ద్వారా రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడమే కాకుండా, రూ. 500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తూ వారి ఆర్థిక భారాన్ని తగ్గించామని పేర్కొన్నారు. ఈ పథకం వల్ల రాష్ట్రవ్యాప్తంగా మహిళలు కోట్ల రూపాయలు ఆదా చేసుకుంటున్నారని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు మరియు వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడం ద్వారా మహిళలను "లక్షాధికారులు" చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఇందిరా గాంధీ హయాం నుండే కాంగ్రెస్ పార్టీ మహిళలకు రాజకీయాల్లో ప్రాధాన్యత ఇస్తోందని, స్థానిక సంస్థల నుండి పార్లమెంట్ వరకు మహిళల వాటా పెరగాలని ఆకాంక్షించారు.రాబోయే రోజుల్లో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టబోయే సేవా కార్యక్రమాలపై ఈ సందర్భంగా దిశానిర్దేశం చేశారు.ఈ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్సీ, పలువురు ఎమ్మెల్యేలు, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ నియోజకవర్గాల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాళ్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

## యువజనోత్సవాల్లో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ప్రతిభ..



హనుమకొండ ప్రతి నిధి, ఏప్రిల్ 18 (జనం సాక్షి) :కాకతీయ విశ్వ విద్యాలయం నిర్వహించిన యూనివర్సిటీ స్థాయి యువజనోత్సవాల్లో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. వివిధ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు మొదటి, ద్వితీయ బహుమతులను కైవసం చేసుకొని కళాశాలకు గౌరవం తీసుకొచ్చారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. జ్యోతి విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ వారి కృషిని అభినందించారు. క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే ఇంకా ఉన్నత స్థాయిలో విజయాలు సాధించగలరని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్ కూడా విద్యార్థుల విజయాన్ని అభినందిస్తూ, ఇలాంటి విజయాలు కళాశాల ప్రతిష్ఠను మరింత పెంచుతాయని పేర్కొన్నారు.ఎన్ఎస్ఎస్ అధికారులైన డా. ఎస్. శ్రీదేవి, ఎ. శ్రీలత, డా. ఎన్. చందర్, డా. ఎ. రమేష్ విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## అటవీ మార్గంలో 30 కి.మీ. వేగానికి మించరాదు

**ఖానాపూర్ ఏప్రిల్ 18 (జనం సాక్షి) :** కవ్వాల్ టైగర్ రిజర్వు జన్నారం డివిజన్ పరిధిలోని అటవీ మార్గం ద్వారా ప్రయాణించే అన్ని రకాల వాహనాలు 30 కి.మీ వేగానికి మించరాదని ఫారెస్ట్ డివిజనల్ అధికారి శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అభయారణ్యం టైగర్ రిజర్వ్ నిబంధనలను అనుసరించి ఈ వేగాన్ని నియంత్రించబడిందని, వాహన చోదకులు ఇట్టి విషయాన్ని గమనించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. వాహనాల అతివేగం కారణంగా వన్య ప్రాణులు గాయాలపాలవడం, కొన్ని సందర్భాలలో మృత్యువాత పడడం జరుగుతుందని తెలిపారు. వన్య ప్రాణుల సంరక్షణలో భాగంగా ఈ నిబంధన అన్ని రకాల వాహన చోదకులు తప్పనిసరిగా పాటించవలసిందిగా ఆయన కోరారు. అలాగే అటవీ జంతువులు రోడ్డు దాటే ప్రాంతాలలో భారీ కేడ్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

## మహిళల సాధికారతకు అండగా కాంగ్రెస్



**జనగామ ప్రతినిధి,ఏప్రిల్ 18(జనంసాక్షి):** జనగామ నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో...కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీజేపీ ప్రభుత్వం కి వ్యతిరేకంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాలరాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ.. మహిళల సాధికారత, రాజకీయ ప్రాతినిధ్యం, కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక పాత్రపై విస్తృతంగా నాయకులు మాట్లాడారు. మహిళా కాంగ్రెస్ ఆవిర్భావం నుంచి నేటి వరకు మహిళల అభ్యున్నతికి, వారి రాజకీయ భాగస్వామ్యానికి, నాయకత్వ వికాసానికి కాంగ్రెస్ పార్టీ విశేష కృషి చేస్తూ వస్తోందని ఆయన స్పష్టం చేశారు. దేశ రాజకీయ చరిత్రలో మహిళలకు గౌరవప్రదమైన స్థానం కల్పించిన పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని పేర్కొన్నారు. 10వ వార్డు కౌన్సిలర్ నిరటి రజిని క్రాంతి మాట్లాడుతూ.. మహిళలకు కేవలం మాటల్లో కాకుండా, అధికారంలో, పాలనలో, ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలక స్థానాలు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ చరిత్ర సాక్ష్యంగా నిలిచిందన్నారు... మాజీ కౌన్సిలర్ లివేమల్ల పద్మలి మాట్లాడుతూ... బీజేపీ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా మహిళల పట్ల, రాజ్యాంగం పట్ల విరుద్ధంగా వ్యవహరిస్తున్న తీరును కాంగ్రెస్ పార్టీ ఖండిస్తుంది. 5వ వార్డు కౌన్సిలర్ మిద్దెపాక భాస్కర్ మాట్లాడుతూ.. భారతదేశానికి తొలి మహిళా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీని అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందని ఆయన గుర్తు చేశారు.

## దైనంపల్లి ప్రవీణ్‌కు సన్మానం



**ఏటూరు నాగారం ఏప్రిల్ 18 (జనం సాక్షి) :** గ్రూప్-1 ఫలితాల్లో సత్తా చాటి డీఎస్పీ (డి.ఎస్.పి) స్థాయికి ఎంపికై, ప్రస్తుతం శిక్షణ పొందుతున్న తర్వాత యూపీసీ సీసీ 2025 అల్ ఇండియా 793 ర్యాంక్ ఐపీస్ (ఐపీఎస్) ఐ ఆర్ ఎస్ కు ఎంపికైన దైనంపెల్లి ప్రవీణ్ కుమార్‌ను ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, మరియు ఏటూరునాగారం సర్పంచ్ కాకులమర్రి శ్రీలత , సన్మానించారు. హైదరాబాద్‌లోని తమ నివాసానికి ప్రవీణ్ కుమార్‌ను, ఆహ్వానించి , ఆయన సాధించిన విజయాన్ని అభినందిస్తూ శాలువా కప్పి సన్మానించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మొదట ఎంతో కష్టపడి డీఎస్పీగా ఎంపికై,తర్వాత యూపీసీ సీసీ 2025అల్ ఇండియా 793 ర్యాంక్ (ఐపీఎస్) ఐఆర్ఎస్ గా ఎంపికైన దైనంపెల్లి ప్రవీణ్ కుమార్ మన ప్రాంతానికి గర్వకారణమని కొనియాడారు. ఉన్నతమైన అధికారిగా బాధ్యతలు నిర్వహించి, మన ఊరికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. దైనంపెల్లి ప్రవీణ్ కుమార్ పట్టుదల నేటి యువతకు గొప్ప మార్గదర్శకమని వారు పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో వారు ప్రవీణ్ కుమార్‌కు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## వరంగల్ జిల్లా డిపిఆర్ఓ ప్రేమలతకు జనం సాక్షి బ్యూరో శుభాకాంక్షలు



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 18 (జనం సాక్షి) :** వరంగల్ జిల్లా పౌర సంబంధాల అధికారిగా (డి పి ఆర్ ఓ) గా బాధ్యతలు స్వీకరించిన ప్రేమలత కు శనివారం వరంగల్ జిల్లా జనం సాక్షి బ్యూరో గజ్జె సురేష్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు వరంగల్ జిల్లా కలెక్టరేట్ లోని పౌర సంబంధాల కార్యాలయంలో ప్రేమలతను కలిసి పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం డి పి ఆర్ ఓ ప్రేమలత పాటుపడాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు.

## రెవెన్యూ కాలువను కబ్జా చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు

- కూత వేటు దూరంలో రెవన్యూ కార్యాలయం, పట్టించుకోని అధికారులు
- తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజల ఆరోపణ
- ఇరిగేషన్,రెవన్యూ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండల ప్రజల విమర్శలు



**గూడూరు, ఏప్రిల్ 18 (జనంసాక్షి ):** ఎన్నో సంవత్సరాలుగా రైతులు పండిస్తున్న పంట పొలాలకు నీరు అందెందుకు కొత్తకుంట చెరువు నుండి వస్తున్నా రెవెన్యూ కాలువను కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న ఘటనపై గ్రామ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గూడూరు మండల కేంద్రంలోని కొత్తకుంట చెరువు నుండి పారకం కాలువ ద్వారా కోడి చెరువుకు వెళ్లాల్సిన సుమారు 300 మీటర్ల పొడవు,10 ఫీట్ల వెడల్పు గల రెవెన్యూ కాలువను కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగా కాల్వను పూడ్చి ఆక్రమించుకున్నట్లు గ్రామస్తులు ఆరోపించారు. ఈ కాలువను పూడ్చి వేయడం వలన వర్షాకాలంలో చంద్రుగూడెం ప్రాంతంలో పడిన వర్షపు నీరు,వేరే వెళ్లే మార్గం లేక ఇళ్లలోకి నీరు చేరి, ముంపు పరిస్థితులు ఏర్పడుతున్నాయని స్థానికులు తెలిపారు. ఇరిగేషన్ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు ఈ సమస్యపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు విమర్శించారు. "భూమి ఎవరిది? రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నది ఎవరు?" అనే ప్రశ్నలు ఇప్పుడు ప్రజల్లో ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి.ప్రభుత్వ భూములను కబ్జా చేసి చట్టాన్ని గాలికి వదిలేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి ఆక్రమణలను తొలగించి కాలువను పునరుద్ధరించడంతో పాటు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వాంకు డోత్ కటార్ సింగ్,భూక్యా సురేష్ నాయక్,ఎండీ రహీం పాషా,కాయితోజు దేవేంద్ర చారి,నూకల అశోక్,మండల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




**టేకుమట్ల ఏప్రిల్ 18 (జనంసాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని టేకుమట్ల చిట్యాల మొగళ్లపల్లి మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం టేకుమట్ల పి ఆర్ ఎం ఆర్ గార్డెన్లో మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణవు హాజరై ఆయన మాట్లాడుతూ మేడిగడ్డ బ్యారేజ్ సందర్శన కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 20వ తేదీన రానున్నారని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణకు తెలిపారు సాయంత్రం నాలుగు గంటలకు మేడిగడ్డ బ్యారేజ్ ను సందర్శించి అనంతరం కాటారం మండలంలోని నస్తూరు పల్లి లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలియజేశారు. బహిరంగ సభకు భూపాలపల్లి నియోజకవర్గం లోని రైతులు ప్రజలను మహిళా సంఘాల సభ్యులను అధిక సంఖ్యలో తరలించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన అన్నారు